

తిరుచానూరు అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




పార్టీ కార్యకర్తలకు బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు హెచ్చరిక


సంపుటి : 03 సంచిక : 279 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, శుక్రవారం 21-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## మార్కెటింగ్ చేసుకోవడం తప్ప.. రైతులకు చంద్రబాబు మేలు చేయరు



- ఏడాదిన్నర పాలనలో రైతులను నిలువునా ముంచేశారు
- అన్నదాత సుఖీభవ పేరుతో రూ.17 వేల కోట్లు ఎగ్గొట్టారు
- 7 లక్షల మంది లబ్ధిదారులను తగ్గించి వెన్నుపోటు

అబద్ధాలు, క్రెడిట్ చోరీలతో తనను తాను మేధావిలా మార్కెటింగ్ చేసుకోవడం తప్ప రైతులకు మేలు చేయాలన్న ఆలోచన చంద్రబాబుకి లేదని ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్, మిగతా 2లో

## 10వ సారి బిహార్ సీఎంగా నితీష్ కుమార్

**పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం**

**నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం**

**సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు**

ఇటీవల బిహార్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఏకంగా 202 స్థానాల్లో విజయం సాధించి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఫలితాల్లో బీజేపీకి అత్యధిక స్థానాలు వచ్చినప్పటికి ముందుగా ప్రకటించిన విధంగా సీఎంగా నితీష్ కుమార్ ను ఎన్డీయే కూటమి ఏకగ్రీవంగా ఎంచుకుంది.

బీహార్‌లో చరిత్ర సృష్టిస్తూ నితీష్ కుమార్ పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఎన్డీయే భారీ విజయం సాధించిన నేపథ్యంలో ఆయన మరోసారి ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించారు.

243 సభ్యుల అసెంబ్లీలో 202 సీట్లను దక్కించుకున్న ఎన్డీయే విజయోత్సాహాన్ని ప్రతిబింబించేలా ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, ఎన్డీయే పక్ష ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, జేడీయూ-బీజేపీ ప్రముఖులు పాల్గొన్నారు.

ఇటీవల బిహార్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఏకంగా 202 స్థానాల్లో విజయం సాధించి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఫలితాల్లో బీజేపీకి అత్యధిక స్థానాలు వచ్చినప్పటికి ముందుగా ప్రకటించిన విధంగా సీఎంగా నితీష్ కుమార్ ను ఎన్డీయే కూటమి ఏకగ్రీవంగా ఎంచుకుంది. అనంతరం బీహార్‌లో చరిత్ర సృష్టిస్తూ నితీష్ కుమార్ పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఎన్డీయే భారీ విజయం సాధించిన నేపథ్యంలో ఆయన మరోసారి ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించారు. 243 సభ్యుల మిగతా 2లో



"రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఆ రాష్ట్రానికి ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి.

## కుప్పం ప్రజలకుల అండగా ఉంటాం



- కుప్పం నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు.
- కుప్పంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి గ్రీవెన్స్ నిర్వహించారు. మిగతా 2లో

## .ఢిల్లీ పేలుడు... బయటకు వెళితే అనుమానంగా చూస్తున్నారు

కశ్మీరీలందరినీ అనుమానిస్తున్నారు: ఒమర్ అబ్దుల్లా

కొంతమంది చేసిన తప్పులకు కశ్మీరీలను బాధ్యులను చేయడం సరికాదన్న ఒమర్ అబ్దుల్లా

ఉగ్ర కుట్రలకు తమను ఎక్కడ బాధ్యులను చేస్తారేమో అనే భయం ఉందని వ్యాఖ్య

ఇతర రాష్ట్రాలకు వెళితే వాహనాన్ని ఎక్కడ తనిఖీ చేస్తారోనని ఆలోచిస్తున్నానని వ్యాఖ్య



ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎర్రకోట సమీపంలో కారు పేలుడు తర్వాత కశ్మీరీలను అందరూ అనుమానంగా చూస్తున్నారని ఆయన అన్నారు. కొంతమంది చేసిన తప్పులకు కశ్మీరీలందరినీ బాధ్యులను చేయడం మిగతా 2లో

## ఎక్కువ పాయింట్లు రష్యాకు అనుకూలంగా ఉన్నాయి

పుతిన్ ఎఫెక్ట్.. ఉక్రెయిన్‌కు షాకిచ్చిన ట్రంప్!

రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకెళ్తున్నారు.



వాషింగ్టన్: రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఇరు దేశాల మధ్య 28 పాయింట్లతో శాంతి ప్రణాళికను ట్రంప్ ఆమోదించారు. మిగతా 2లో

## ఆత్మాహుతి దాడి అమరత్వం కాదు, ఘోర పాపం



- ఢిల్లీ పేలుళ్ల నిందితుడి వీడియోపై స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ
- ఇస్లాంలో ఆత్మాహుతి, అమాయకుల హత్య నిషిద్ధమని స్పష్టీకరణ
- కొత్త ఉగ్రవాద ముఠాపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించిన ఒవైసీ
- ఆత్మాహుతి దాడిని "అమరత్వం"గా అభివర్ణిస్తూ ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ ఉన్-నబీ చేసిన వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు.

ఆత్మాహుతి దాడిని "అమరత్వం"గా అభివర్ణిస్తూ ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ ఉన్-నబీ చేసిన వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, మిగతా 2లో

## వీఐపీ ప్రతినిధుల చుట్టూ మూడంచెల భద్రత

'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047'కు పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు కల్పిస్తోంది.

వీవీఐపీ అతిథులకు ఎలాంటి అసౌకర్యం, అంతరాయం కలగకుండా అడుగడుగునా నిఘా ఏర్పాట్లు చేస్తోంది.

ఇప్పటికే అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) డీఎస్ చౌహాన్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటైంది.

వచ్చే నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలోని మీర్‌ఖాన్‌పేటలో వంద ఎకరాల్లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047'ను నిర్వహించనున్నారు.

ఈ సదస్సుకు సుమారు 2,500 మంది పోలీసు బలగాలు బందోబస్తులో పాల్గొంటాయి.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ పెట్టుబడి సంస్థల ప్రతినిధులు, బహుళ జాతి సంస్థల అధినేతలు, దేశీయ సంస్థల ప్రముఖులు, పారిశ్రామిక దిగ్గజాలు సుమారు 500%-%600 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు.

వీరి సహాయక సిబ్బంది సుమారు 3 వేల మంది రానున్నారు.

వీఐపీ ప్రతినిధుల చుట్టూ మూడంచెల భద్రత ఉంటుంది. పోలీసు బలగాలతో పాటు ప్రైవేట్ ఏజెన్సీ కూడా భద్రతా ఏర్పాట్లలో పాలుపంచుకోనుంది.

**'గ్లోబల్ సమ్మిట్'పై డేగ కన్ను**

**నగరంలోని స్టార్ హోటళ్లలో అతిథులకు బస**

**మహిళా పారిశ్రామికవేత్తల కోసం స్పెషల్ ఉమెన్స్ వింగ్**

**వేదిక చుట్టూ వెయ్యికి పైగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు**

**ఇందిరమ్మే స్ఫూర్తి.. కోటి మందికి చీరలు: రేవంత్ రెడ్డి**



ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం సుమారు వెయ్యి మంది ట్రాఫిక్ పోలీసులను నియమించనున్నారు. రహదారుల మళ్లింపు, బారికేడ్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్ నిర్వహణ వంటి వాటి కోసం ట్రాఫిక్ మార్షల్స్‌ను నియమించుకోనున్నారు. అతిథుల పికప్-డ్రాప్‌తో పాటు వాహనాల మూవ్‌మెంట్‌ను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరిస్తుంటారు.

'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047'కు పోలీస్ శాఖ పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు కల్పిస్తోంది. వీవీఐపీ అతిథులకు ఎలాంటి అసౌకర్యం, అంతరాయం కలగకుండా అడుగడుగునా నిఘా ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) డీఎస్ చౌహాన్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటైంది. వచ్చే నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలోని మీర్‌ఖాన్‌పేటలో వంద ఎకరాల్లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047'ను నిర్వహించనున్నారు. మిగతా 2లో

## కాంగ్రెస్‌కు ఓటేస్తే పంచాయతీలకు నయా పైసా రాదు

రేవంత్ రెడ్డి ఇప్పుడేం చేస్తారో చూడాలి:

ప్రాసిక్యూషన్‌కు కేటీఆర్‌ను అనుమతించడంపై బండి సంజయ్

బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారన్న బండి సంజయ్

గవర్నర్ ప్రాసిక్యూషన్‌ను అనుమతి ఇవ్వవద్దనే సీఎం కోరుకున్నారని వ్యాఖ్య

అవినీతిపరుల ఆస్తులను జప్తు చేస్తానని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని వెల్లడి

రాజమౌళి నిండు నూరేళ్ళు బ్రతికి మంచిగా సక్సెస్ అవ్వాలి: బండి సంజయ్



ఫార్ములా ఈ-కారు రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ అనుమతిచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ ఏమి చెబుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, మిగతా 2లో

## ఇందిరా గాంధీ విజయాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందాయి



- భారత తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు.
- దూరదృష్టి, దృఢ సంకల్పం, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న కీలక నిర్ణయాలతో దేశ అభివృద్ధికి ఆమె చేసిన కృషిని నాయకులు, ప్రముఖులు స్మరించుకున్నారు. మిగతా 2లో

## జగన్ బయట ఉంటే ప్రమాదమే.. బెయిల్ రద్దు చేయాల్సిందే

**జగన్‌కు సిగ్గు శరం ఉందో లేదో అర్థం కావడం లేదు**

వైసీపీ అధినేత జగన్‌పై టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మరోసారి ధ్వజమెత్తారు.

కోర్టు కు వెళ్తూ పెళ్లి పీటలు ఎక్కే వాడిలా బిల్డప్ ఇస్తూ జగన్ కోర్టు బోనులోకి వెళ్లారంటూ వ్యాఖ్యలు చేశారు.



వైసీపీ అధినేత జగన్‌పై టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మరోసారి ధ్వజమెత్తారు. కోర్టు కు వెళ్తూ పెళ్లి పీటలు ఎక్కే వాడిలా బిల్డప్ ఇస్తూ జగన్ మిగతా 2లో

## తిరుమలలో కల్తీ నెయ్యి కేసు... వైవీ సుబ్బారెడ్డిని హైదరాబాద్‌లో ప్రశ్నించిన సిట్ అధికారులు

**కల్తీ నెయ్యి కేసులో వేగవంతమైన దర్యాప్తు**

టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని విచారిస్తున్న సిట్

విజయవాడకు రాలేననడంతో హైదరాబాద్‌లోనే ప్రశ్నలు

పీఏ అప్పన్న ఇచ్చిన సమాచారంతో సుబ్బారెడ్డి విచారణ

నెయ్యి సరఫరా ఒప్పందాలపై అధికారులు ఆరా



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం ఆరోపణలకు సంబంధించిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా మిగతా 2లో

## జాబ్ మేళాకు భారీగా హాజరైన నిరుద్యోగ యువతీ యువకులు

నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్




**యర్రగొండపాలెం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశంజిల్లా యర్రగొండపాలెంలో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ,జిల్లా ఉపాధి కార్యాలయం,సీడాప్ సంయుక్త గురువారం రోజు డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిరుద్యోగులు భారీగా దాదాపు 9 కంపెనీలు వారు పాల్గొన్నారు. 19 నుంచి 30 వయసు గల మధ్య వయసు కలిగి పదో తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ, ఐటిఐ, డిప్లమా పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు జిల్లాలోని నలుమూలల నుండి ఘనంగా హాజరయ్యారు. ఉద్యోగంలో జాయిన్ అయిన వారికి 13 వేల నుండి 20,000 వరుకు జీతం ఇవ్వనున్నట్లు స్కిల్ హాబ్ కో అర్డినేటర్ విజయ్ కుమారి అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు చిట్యాల. వెంగళ్రెడ్డి, మంత్రునాయక్, చేకూరి. సుబ్బారావు,వేగినాటి. శ్రీనివాస్ లు,శనగా. నారాయణ రెడ్డి, చేదూరి. కిశోర్,చేదూరి. ప్రభాకర్ రావు,దొంతా. వెంకట్రావు ,కాలేజీ సిబ్బంది, టిడిపి నాయకులు, అధికారులు తదితరులు పొల్గాన్నారు.

## తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం అమలాపురం సర్కిల్ అధ్యక్షునిగా గొడవర్తి సురేష్.



**ఆలమూరు,నవంబర్ 20(అఖండ భూమి న్యూస్):** తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం అమలాపురం సర్కిల్ అధ్యక్షునిగా ఆలమూరుకు చెందిన గొడవర్తి సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కన్వీనర్ గా భారతి వెంకటేశ్వరరావు, సభ్యులుగా దేవదాసు రమేష్, బడుగు రాజు, కుడుపూడి బాలాజీలు నియమితులయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ అభివృద్ధి, విద్యుత్ కార్మికుల శ్రేయస్సుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు గొడవర్తి సురేష్ తెలిపారు.

## ముత్యాల సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు



**కాకినాడ జిల్లా నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు ముత్యాల సత్యనారాయణ తల్లి ముత్యాల సరస్వతి ఇటీవల మరణించారు. విషయం తెలిసిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు గురువారం యర్రంపాలెం గ్రామంలోని ముత్యాల సత్యనారాయణ ని వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి సరస్వతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పూతల మోహన్రావు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల దుర్గారావు, ముత్యాల భాస్కరరావు, బిక్కిన వెంకటరమణ, బిక్కిన వీరభద్రరావు, ముత్యాల రాంబాబు, ముత్యాల వీరభద్రరావు, ముత్యాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నాడు చావాలని అనుకున్న కల్పనా... నేడు వేల కోట్ల సామ్రాజ్యాధిపతి..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** పిల్లవయసులోనే వివాహం, అత్తారింటి వేధింపులు, సమాజం హేళనుఇవన్నీ ఎదుర్కొన్న కల్పనా సరోజ్ జీవితమే నిజమైన స్లమ్‌డాగ్ మిలియనీర్ కథ. మహారాష్ట్రలోని చిన్న గ్రామంలో పుట్టిన ఆమె 12 ఏళ్లకే పెళ్లైనదీ, అనంతరం నరకయాతన అనుభవించిందీ. ఒత్తిళ్లను తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం చేసినా ప్రాణాలతో బయటపడి, 1972లో ముంబై చేరి నెలకు రూ.60 జీతంతో పనిచేస్తూ కొత్త జీవితం మొదలుపెట్టింది. సెలాయింగ్ నుంచి చిన్న దుకాణం వరకు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుని ఎదిగిన ఆమె, అక్కను మందులేవీ లేక కోల్పోయిన తర్వాత పెద్ద లక్ష్యాలు పెట్టుకుంది. 1975లో రూ.50,000 లోన్‌తో వ్యాపారప్రారంభం చేసి, తదుపరి రియల్ ఎస్టేట్‌లో అడుగుపెట్టి కోట్లు సంపాదించింది. 1980ల్లో మూతపడిన కామాని ట్యూబ్స్ పునరుద్ధరణ బాధ్యత కార్మికులు ఆమెకు అప్పగించగా, 1999 నుండి ఆమె తీసుకున్న కఠిన చర్యలు ఫలించి కంపెనీ తిరిగి నిలబడింది. 2006లో చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమె రుణాలన్నీ తీర్చి, కంపెనీని లాభాల్లోకి మార్చింది. నేడు కల్పనా సరోజ్ ఆధ్వర్యంలో ఏడు కంపెనీల మొత్తం టర్నోవర్ రూ.2,000 కోట్లు. కామాని ట్యూబ్స్ ప్రతి ఏడాది కోట్ల లాభాలు ఆర్జిస్తోంది. 2013లో ఆమెకు పద్మశ్రీ పురస్కారం లభించింది.

## పత్తి రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా దేవండ్ల శ్రీనివాస్



**యర్రగొండపాలెం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** పత్తి రైతుల సమస్యలపై ఈనెల 18న కర్నూలు జిల్లా, ఆదోనిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో పత్తి రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా దేవండ్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మెమోరాండమ్ లు తయారు చేసి పత్తి రైతుల చేత నవంబర్ 21,22,23, తేదీలలో సంతకాల సేకరణ చేసి 24వ తేదీన గ్రామ సచివాలయంలోని అధికారులకు అందజేయాలని తెలిపారు. పత్తి రైతులకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధర (సీ2 ం50%) ప్రకటించి ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ.12000 చెల్లించాలన్నారు. పత్తి దిగుమతి సుంకు తగ్గింపు జిఓను ఉపసహరించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చే పత్తికి రాష్ట్ర ప్రభుత్వం రవాణా చార్జీలు చెల్లించాలన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వద్ద నిల్వ ఉన్న సుమారు 2.5 లక్షల బేళ్ళను వెంటనే విక్రయించాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలపై ఉన్న జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటా పత్తికి రూ.3000లు బోనాస్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన పంటలకు పంటల బీమా వర్తింపు చెయ్యాలన్నారు.

## జగ్గంపేటలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుళ్ళ రామకృష్ణ గుడ్ విల్ విజిట్ 2025

మాజేటి సత్యనారాయణ తన భార్య రమాదేవి జ్ఞాపకార్ధం తొమ్మిది లక్షల విలువ గల కారు వితరణ






**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రతినిధి నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీనివాస్ స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్, వాసవి క్లబ్ వనిత, వాసవి క్లబ్ బీటెక్ యూత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జగ్గంపేట వాసవి క్లబ్ అధ్యక్షులు మానేపల్లి రామానుజ అధ్యక్షతన క్లబ్బు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుళ్ళ రామకృష్ణ గుడ్ విల్ విజిట్ 2025 కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మరో ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్బు ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త కొండబాబు హాజరయ్యారు. గుడ్ విల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాల లో భాగంగా వికాస తరంగిణి కాకినాడ వారికి తొమ్మిది లక్షల విలువగల కారు వితరణ చేసిన మాజేటి సత్యనారాయణ వారి భార్య రామాదేవి జ్ఞాపకార్థం కారు అందించారు. బీపీ, షుగర్ వ్యాధి గుర్తింపు వైద్య శిబిరం నిర్వహించారు. ఎంబిబిఎస్ చదువుతున్న పేద విద్యార్థినికి 15000 ఆర్థిక సాయం అందించారు. ఇంద్రపాలెం లో గల శ్రీ గోపాల గో సంరక్షణ సంఘం కు 50,000 వితరణ, వాసవి మనో నేస్తం మనో దివ్యాంగం సహాయం కింద మానసిక దివ్యాంగులకు దుప్పట్లు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుళ్ళ రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవా కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. ముఖ్యంగా జగ్గంపేట వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత క్లబ్ వాసవి బిటెక్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఇసి ఆఫీసర్ నాళం ఆండాళ్, క్యాబినెట్ సెక్రెటరీ మామిడిపాక సతీష్, క్యాబినెట్ ట్రెజరర్ కంచర్ల వెంకట సత్యనారాయణ, ఐపిసి బొండా వీర సత్యనారాయణమూర్తి, ఐపిసి గ్రంధి నాగబాబు, మతంశెట్టి నారాయణ, మతంశెట్టి లావణ్య, ఉద్దగిరి కామేష్, మానేపల్లి యామిని, బోండా అయ్యప్ప, నిట్టల శ్రీనివాస్,నిట్టల నాగలక్ష్మి, మతంశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ కులదురహంకార హత్యను ఖండిస్తూ



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన...

హత్య జరుగుతుందని తెలిసీ విచారణలో జాప్యం

కులాంతర వివాహ రక్షణ చట్టం తేవాల్సిందే..

బాధిత కుటుంబానికి 50 లక్షలుపరిహారం ఇవ్వాలి..

ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

తెలంగాణ. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** కులోన్మాదులుగా వ్యవహరించిన కొందరు వ్యక్తులు అత్యంత అమానవీయంగా దళితుడైన ఎర్ర రాజశేఖర్ ను హత్య చేయడం వెనుక ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యం ప్రధాన పాత్ర పోషించాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరుక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ ను అర్ధరాత్రి కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా దహనం చేయడం ఘోరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసులు దృష్టిలో ఉందని కానీ బాధితుడి కుటుంబాన్నే టార్గెట్ చేసిన పోలీసులు వారిని బెదిరించడం, పెళ్లికి నిరాకరించడం జరిగిందని అన్నారు. వెంకటేష్(అమ్మాయి తండ్రి) మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్ ను బయటికి తీసుకు వెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్ల రాజశేఖర్ మరణించాడని పేర్కొన్నారు. తమ్ముడు ప్రేమకు సంబంధించి అన్నను ఒకవైపు పోలీసులు వేధించడం, మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం అత్యంత దారుణం అన్నారు.రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆసిఫాబాద్లో శ్రావణి హత్య కూడా జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి గాని ఈ వ్యవహారంపై స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలని వారి కుటుంబానికి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఇకనైనా దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర కన్వీనర్ నారబోయిన వెంకట్ యాదవ్, పూర్వ విద్యార్థుల జిల్లా కన్వీనర్ భయ్యా మల్లికార్జున్ యాదవ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, టిపిటిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె. నరసింహారావు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య, ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం, మాల మానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల నరసయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు షేక్ సైదా,పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు షేక్ సైదులు, ఆవాజ్ జిల్లా నాయకులు షేక్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఛీటింగ్ కేసులో ముద్దాయి అరెస్ట్

**యర్రగొండపాలెం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** గురువారం 20.11.2025 మధ్యాహ్నం 12.30 గంటలకు ముద్దాయిని యర్రగొండపాలెం గ్రామము లోని పుల్లలచెరువు వెళ్ళు రోడ్డు లో రీనా కాలేజీ దగ్గరలో అరెస్ట్ చేయడమైనది.పిర్యాది: మాదాల సూర్య నారాయణ తండ్రి సుబ్బారావు, వయస్సు 38 సంవత్సరాలు, కమ్మ కులం, వ్యవసాయం, యర్రగొండపాలెం మండలం ఆయమ్మబొట్లపల్లి గ్రామం, యర్రగొండపాలెం మండల బిజెపి అధ్యక్షుడు.ముద్దాయి : తోట బాలాజీ నాయుడు తండ్రి చంటి బాబు, వయస్సు 47 సంవత్సరాలు, బలిజ నాయుడు కులం, చెంచల్గూడ, సైదాబాద్, హైదరాబాద్ నగరం, కిర్లంపూడి గ్రామం మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పైన పేర్కొన్న నిందితుడు తోట బాలాజీ నాయుడు తండ్రి చంటి బాబు, ఫిర్యాదుదారుడైన మాదాల సూర్యనారాయణ తండ్రి సుబ్బారావు, వయస్సు 38 సంవత్సరాలు, కమ్మ కులం, ఆయంబొట్లపల్లి యర్రగొండపాలెం మండలం, సెల్ నెం.9573147735 నకు తన ఫోన్ నంబర్ 959037219 నుండి కాల్ చేసి, తన పేరు సంజయ్ కుమార్ అని, తాను విజయవాడ నుండి ఫోన్ చేస్తున్నానని, ఫిర్యాదుదారునికి పియమ్ యుయన్-ఎంప్లాయిమెంట్ రిసోర్స్ నుండి రుణాలు మంజూరు చేశాడని చెప్పగా, ఫిర్యాదుదారుడు ముద్దాయిని నమ్మి రూ. 1,29,000/- మొత్తాన్ని పంపించాడు, తరువాత ఫిర్యాదుదారుడు మోసపోయినట్టు గ్రహించి, నిందితుడు తోట బాలాజీ నాయుడు ఫోన్ చేసి ఇంకొంత సొమ్ము ఇక్కడికి వస్తే ఇస్తాను మిగతా రుణాలు కూడా మంజూరు చేయమని నమ్మబలికి, అదే విషయాన్ని వై పాలెం పోలీస్ వారికి తెలియపరచగ, మా పోలీస్ చాక చక్యంగా ముద్దాయిని అదుపులోనికి తీసుకొని ఈ 20.11.2025 మధ్యాహ్నం 12.30 గంటలకు ఉన్నత అదికారుల ఆదేశాల మేరకు అరెస్ట్ చేయడమైనది. ముద్దాయిని అదుపులోనికి తీసుకొని విచారించే సమయంలో తానుగా చెప్పుటలో ముద్దాయి 1999లో చదువు పూర్తి చేసి 2000 సంవత్సరంలో యన్ టి పి యస్లో ఇంజనీర్ గా చేసి, తరువాత 2007 సంవత్సరంలో ఏఇగా పదోన్నతి పొంది రామగుండంకు బదిలీ అయినట్లు, 2009 సంవత్సరంలో ఏసిబి సిబిఐ కేసుల్లో సస్పెండ్ అయినట్లు, ఆ కేసులో అతను జైలుకు వెళ్ళినట్లు, 3 నెలల తర్వాత, అతను జైలు నుండి విడుదల అయినట్లు. అతను రాజకీయ నాయకులను టార్గెట్ చేసుకొని, వారిని మోసం చేసి డబ్బు వసూలు చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పినాడు. ఈ విదంగా మొదట 2009 సంవత్సరంలో, విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్ర స్వామిని మరియు ఉద్యోగ శ్రీ ఆధ్వర్యంలోని 20 మంది సభ్యులకు మోసపూరిత మాటలు చెప్పి లక్ష రూపాయలు వసూలు చేశాడు, ఎమ్మెల్యే %ఒ% మంత్రి చీపురుపల్లి బోస్తా సత్య నారాయణ, ఎమ్మెల్యే సాలూరు రాజన్న దొర, బొబ్బిలి ఎమ్మెల్యే రాజా సుజయ కృష్ణ రంగారావు, పార్వతీపురం ఎమ్మెల్యే శత్రుచెర్ల విజయరామరాజు, సంతబొమ్మాళి ఎమ్మెల్యే అచ్చ మనాయుడు, కారంచేడు ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరరావులను కూడా మోసం చేశాడు. మొత్తంగా, అతను సుమారు 50 మంది రాజకీయ నాయకులను మోసం చేసి, వారి నుండి డబ్బు సంపాదించినందుకు జైలులో ఉన్నాడు. ఈ విధంగా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అతనిపై సుమారు 32 కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో, అతను 2017 లో చెర్లపల్లి జైలులో ఉన్నప్పుడు, అతనికి గొంతు క్యాన్సర్ వచ్చింది మరియు అప్పటి నుండి క్యాన్సర్కు మందులు తీసుకుంటున్నాడు. అతనికి గతం నుండి %ఎ×ఎ% వ్యాధి కూడా ఉంది. 2023లో నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయానికి ఇన్చార్జీగా ఉన్న కొండ్రెడ్డి రారంగ రెడ్డిని ఫోన్లో సంప్రదించి, నెల్లూరు ఎంపీ నియోజకవర్గానికి కేటాయించిన పియమ్జీ వై పథకం కింద మొత్తం 76 మందికి రుణాలు మంజూరు అయ్యాయని, మోసపూరిత ప్రకటనలు చేసిన తర్వాత, అతని నుండి సుమారు 4 లక్షలు వసూలు చేశాడని చెప్పాడు. అతన్ని బాలాజీ నగర్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు, జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత కూడా, అతను రాజకీయ నాయకులను మోసం చేస్తూ ఉన్నాడు.

# 89 వేలమంది నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

అప్పటివరకు కాంగ్రెస్ పోరాటం

డిసెంబర్ మొదటివారంలో వై.ఎస్.షర్మిల పోలవరం ప్రాజెక్టు సందర్శన నిర్వాసితుల తో భేటీ

పీసీసీ ఉపాధ్యక్షుడు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ నిర్వాసితుల అధ్యయన కమిటీ చైర్మన్ మార్టిన్ లూథర్




**రాజమహేంద్రవరం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** పోలవరం ప్రాజెక్టు ముంపువల్ల నష్టపోతున్న 89 వేలమంది నిర్వాసితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని పోలవరం ప్రాజెక్టు నిర్మాణ, నిర్వాసితుల అధ్యయన కమిటీ చైర్మన్, పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా నియమించిన తమ కమిటీ పోలవరం నిర్వాసితుల సమస్యలను తెలుసుకుంటోందని ఈనెల 18 న గత ఆరునెలలకు సంబంధించిన కమిటీ ప్రగతిపై సమీక్ష చేశామని చెప్పారు. తొలుత పోలవరం ఎత్తు 45.72 మీటర్లని దీనివల్ల 89 వేలమంది నిర్వాసితులవుతున్నారని వీరందరికీ రూ.55 వేల కోట్లు నష్టపరిహారం ఇవ్వాల్సిఉందని వివరించారు. కాని ప్రాజెక్టు లో నీటి నిలువ ఎత్తు 41.15 మీటర్లకు తగ్గించి 38 వేలమంది నిర్వాసితులకు రూ. 30 వేల కోట్లు మాత్రమే నష్ట పరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. దీనివల్ల రూ.25 వేల కోట్లు ఎగవేయడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తోందని తద్వారా సుమారు 50 వేలమంది పోలవరం ప్రాజెక్టు వలన నిర్వాసితులు నష్టపోతారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికీ ఆర్ ఆర్ ప్యాకేజీ అందేవరకు కాంగ్రెస్ పోరాటం చేస్తుందని మార్టిన్ లూథర్ స్పష్టం చేశారు. పోలవరం ఎత్తు 41.15 మీటర్లకు తగ్గించడంవల్ల ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం అవుతుంది తప్ప బహుళార్ధసాధక ప్రాజెక్టు అవ్వదని ఆయన విమర్శించారు. దీని ప్రకారం ఇంతవరకు కేవలం 25.75 శాతం మాత్రమే ఆర్.ఆర్.ప్యాకేజీలో పరిహారం అందిందని,75 శాతం మందికి ఇంకా చెల్లించాల్సిఉందని ఆయన చెప్పారు. డిసెంబరు మొదటివారంలో పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వస్తున్నారని, నిర్వాసితులతో మాట్లాడతారని మార్టిన్ లూథర్ తెలిపారు. అధ్యయన కమిటీ సభ్యుడు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు లో నీటి నిలువ ఎత్తు 45.72 మీటర్ల ఉంచకుండా 41.15 మీటర్లకు తగ్గిస్తే పంపులు పెట్టి నీరు తోడి కాలువల ద్వారా పంపాల్సి వస్తాది అని అప్పుడు పోలవరం ప్రాజెక్టు కట్టి ఉపయోగం ఏమిటి అని అడిగారు. ప్రాజెక్టులో నీటి నిలువ ఎత్తు 45.72 మీటర్ల ఉంచకపోతే గ్రావిటీ ద్వారా రెండు కాలువల నుండి వైజాగ్, కృష్ణా జిల్లాలకు సహజంగా కాలువల ద్వారా నీరు వెళ్లకపోవడమే కాకుండా నీటి నిలువ సామర్థ్యం తగ్గించడం వల్ల జల విద్యుత్ కేంద్రానికి సరిపడా నీళ్లు వెళ్ళకుండా జలవిద్యుత్ ఉత్పత్తి జరగదని అప్పుడు జల విద్యుత్ కేంద్రం కూడా నిరుపయోగం అవుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు 2027 అక్టోబరు నాటికి పూర్తవుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని, గోదావరి పుష్కరాల సమయానికి పూర్తి చేయాలని, ఇప్పటికే 80 శాతం పూర్తి చేశారని చెప్పారు. ప్రాజెక్టు లో నీటి నిలువ ఎత్తు 41.15 మీటర్లకు తగ్గించి రూ.25 వేల కోట్లు పరిహారాన్ని ఎగవేయాలని కేంద్రం చూస్తోందని ఆయన మండిపడ్డారు దీన్ని కూటమి ప్రభుత్వం తెలుసుకొని పూర్తి నిలువ సామర్థ్యం ఎత్తు 45.72 తప్పకుండా ఉంచి అలా ఉంచడం వల్ల నిర్వాసితులైన ప్రతి ఒక్కరికి పూర్తి చెల్లించాలని అలా చేయని పక్షంలో నిర్వాసితుల తరుపున కాంగ్రెస్ పార్టీ పోరాడుతామని అన్నారు. పోలవరం ప్రాజెక్టులో నీటి నిలువ సామర్థ్యం ఎత్తు 41.15 మీటర్లకు తగ్గించినా ఏపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని కనీసం ప్రశ్నించడం లేదని టి.కె.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. ముంపు ప్రాంతం లోని 89 వేలమంది నిర్వాసితులకు ఆర్.ఆర్.ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, నాయకులు బెజవాడ రంగారావు,దేవత సుధాకర్, కొవ్వూరి శ్రీనివాసరావు,కిషోర్ జైన్, నల్లా వీర్రాజు, బత్తిన చంద్రరావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## సారపల్లి పోతురాజు కుటుంబాన్ని పరామర్శించిన 5000 ఆర్ధిక సహాయం

**ప్రత్తిపాడు నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన సారపల్లి పోతురాజు ఇటీవల కాలంలో అకాల మరణం చెందినారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్ధించి ఆ నిరుపేద కుటుంబాలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గంట గంగబాబు ముమ్మిడి వీరబాబు గంట బుజ్జి సుంకర తమ్మా రావు గంట చిట్టిబాబు దారా నూకరాజు నార్లంక వెంకన్న బాబు ,కొప్పన బుజ్జిబాబు సుంకర దుర్గాబాబు ,ముమ్మిడి రాంబాబు కొప్పిరెడ్డి ఏసుబాబు కొప్పిరెడ్డి శివాజీ చెవల వెంకన్న బాబు ,చుక్క పండు ఎంపీటీసీ నానిపల్లి చంటి ,యాళ్ల ఏసు ,కుడుముల శ్రీను వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చిన్న కండ్లేరు చెరువు లీకేజీ మరమ్మతులు వెంటనే ప్రారంభించాలి








రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్

**పుల్లలచెరువు నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలానికి జీవనాడిగా నిలిచే చిన్నకండ్లేరు చెరువు ఎడమ కాలువలో కొన్ని రోజులుగా కొనసాగుతున్న లీకేజీ రైతుల్లో తీవ్ర ఆందోళనలు రేకెత్తిస్తోంది. చెరువుల్లో నీరు నిల్వ ఉండాల్సిన సమయంలో రోజుల తరబడి లీకేజీ కారణంగా నీటిమట్టం పడిపోతోందని, చెరువు కట్ట బలహీనపడే ప్రమాదం ఉందని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బృందం పుల్లలచెరువు చిన్నకండ్లేరు లీకేజీ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పురోగమనం పేరుతో ఏ ప్రభుత్వం వచ్చినా చెరువుల పరిరక్షణపై సరైన దృష్టి పెట్టకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరువు కట్టకు గండి పడినప్పుడు అప్పటి మంత్రిగా ఉన్న ఆదిమూలపు సురేష్ కొంతపాటి పూడ్చే పనులు చేపట్టినప్పటికీ అవి ఫలితం ఇవ్వకపోవడంతో లీకేజీ సమస్య యథాతథంగా కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బాధ్యతలో ఉన్న నేపథ్యంలో వెంటనే జోక్యం చేసుకుని చెరువు కట్టను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువు కట్ట బలహీనత కొనసాగితే కింది తెల్లగట్లతో పాటు పరిసర గ్రామాలు ప్రమాదంలో పడే అవకాశముండటంతో రైతులు గండిపడే భయంతో రాత్రింబవళ్లు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. టీ%-%5 కాలువకు అనుబంధంగా ఉన్న ఈ చెరువు ఒక టీఎంసీ సామర్థ్యం కలిగి ఉండగా, భూగర్భ జలాల పెరుగుదలకు ప్రధాన ఆధారంగా నిలుస్తుందని, దాదాపు 2500 ఎకరాలకు సాగునీరు, 5000 బోర్లకు ఈ చెరువు జీవనాధారమని ఆయన గుర్తుచేశారు. నీరు ఇలా వృథా అవుతుండగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చలనం లేకపోవడం బాధాకరమని, మరికొద్ది రోజులు ఇలా కొనసాగితే రాబోయే వ్యవసాయ కాలం సంక్షోభంలో పడుతుందని రైతులు పేర్కొన్నారు. చెరువులో ఇప్పటికే రెండు అడుగుల మేర నీరు బయటకు వెళ్లిపోయినట్లు రైతులు తెలిపారు. ఈ విషయం మీద మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఇరిగేషన్ శాఖ అధికారులను రైతు సంఘం ఇప్పటికే అప్రమత్తం చేసినట్లు తెలిపారు. చెరువు కట్టకు శాశ్వత పునరుద్ధరణ పనులకు ఒక కోటి 40 లక్షల ప్రతిపాదనను ప్రభుత్వం వద్దకు పంపినట్టు, అలాగే ఎఫ్డిఆ కింద 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఇరిగేషన్ విభాగం ఫోన్ ద్వారా తెలిపిందని రైతుసంఘం నాయకులు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖ వారు తక్షణ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు, ధర్నాలు తప్పవని, రైతు సంఘం మిగతా సంఘాలతో కలిసి ఉద్యమానికి సిద్ధమవుతామని నాయకులు హెచ్చరించారు. చెరువును కాపాడుకోవడం ఈ ఆయకట్టు కింద ఉన్న ప్రతి రైతు బాధ్యతగా వారు పిలుపునిచ్చారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవండ్ల శ్రీనివాస్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మన్నె సాంబశివరావు, వెలుగొండ ప్రాజెక్టు సాధన సమితి సభ్యులు కొర్లకుంట జానకిరఘు, జి.గురునాధం, క.కోటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇదెమ్మ, ఆయకట్టు మాజీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఆనందరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో మంచి టూరిస్టు హబ్ గా రివర్ ఫ్రంట్

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

వైసీపీ పాపాల పనులు... ప్రజలకు శాపాలు

- మాజీ ఎంపీ భరత్ పబ్లిసిటీ పిచ్చితో ప్రజాధనం దుర్వినియోగం

- కక్కుర్తితో అడ్డదిడ్డంగా దేవీచౌక్... పుష్కరఘాట్ వద్ద రాళ్ళు

- వాటిని తన్నుకుని నిత్యం పడిపోతున్న ప్రజలు







**రాజమహేంద్రవరం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** గత ఐదేళ్ళ వైసీపీ నాయకుల పాపాల పనులు ప్రజలకు శాపాలుగా మారాయని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ సొంత అజెండాతో పనిచేసి అడ్డదిడ్డంగా వ్యవహరించి దేవీచౌక్ పుష్కరఘాట్ లో రాళ్ళు వేయడం వల్ల నిత్యం వీటిని తన్నుకుని ప్రజలు పడిపోతున్నారని ఆయన అన్నారు. గురువారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నగరపాలకసంస్థ కమిషనర్ రాహుల్ మీనా, కూటమి నాయకులతో కలిసి రివర్ ఫ్రంట్ పనులు పరిశీలించారు. అనంతరం, పుష్కరఘాట్ ,దేవీచౌక్ లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేసిన రాళ్ళను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కూటమి నాయకులతో ప్రచారానికి వెళితే ప్రజలు, వ్యాపారులు ఎ.కె.సి కాలేజీ రోడ్డులో హ్యాపీ స్ట్రీట్ తొలగించాలని, మెయిన్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ స్తంభాలు తీసివేయాలని, దేవీచౌక్ పుష్కరఘాట్ లో రాళ్ళపై రోడ్డు వేయాలని అడిగారని, ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే లైట్లు, హ్యాపీ స్ట్రీట్ తొలగించామని, ఈ రాళ్ళు విషయంలో విజిలెన్స్ విచారణ జరిగిందని, త్వరలో వీటికి మోక్షం కలుగుతుందని అన్నారు. దేవీచౌక్ లో రాళ్ళు పైకిలేచి పోవడంవల్ల రోజూ ద్విచక్ర వాహనాలపై వెళ్ళేవారు, పాదచారులు పడిపోతున్నారని, కాళ్ళు చేతులు విరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేవీ నవరాత్రుల్లో ఎంతోమంది భక్తులు ఇలాగే పడి దెబ్బలు తగిలించుకున్నారని, తనకు తెలిసి ఈ రాళ్ళు వేయించిన ప్రబుద్ధుడిని లక్షలమంది తిట్టుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ రాళ్ళు వేసి ప్రజాధనం దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. త్వరలో రాళ్ళు పూర్తిగా తొలగించడం లేదా పైన రోడ్డు వేయడం చేయిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హామీ ఇచ్చారు. రివర్ ఫ్రంట్ పనులు పూర్తవుతాయని, ఈ ప్రాంతం మంచి టూరిస్టు హబ్ గా మారుతుందని, ప్రజలు కుటుంబాలతో ఇక్కడకు వచ్చి ఆస్వాదిస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు మాట్లాడుతూ దేవీచౌక్ పుష్కరఘాట్ లో అవగాహన లేకుండా రాళ్ళు వేయించి మాజీ ఎంపీ మార్గాని భరత్ ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. దేవీచౌక్ లో రోజూ పది పన్నెండు మంది పడిపోతున్నారని, వర్షం వస్తే పరిస్థితి మరీ దారుణంగా ఉంటోందని మండిపడ్డారు. జనసేన నగర ఇన్చార్జి అత్తి సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ ఎంపీ మార్గాని భరత్ పబ్లిసిటీ పిచ్చితో ప్రజాధనం దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. భరత్ రామ్ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశాడని మండిపడ్డారు. భరత్ రామ్ అధికార మదంతో నగరంలో చేసిన పనులన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటిని సరి చేసేందుకే చాలా సమయం పడుతుందన్నారు. ఉమా మార్కండేయ స్వామి ఆలయం మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు మాట్లాడుతూ మాజీ ఎంపీ భరత్ రోమ్ లో చూసి ఇక్కడ ఈరాళ్ళు వేయించి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. వ్యాపారి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ దేవీచౌక్ రాళ్ళవల్ల ప్రజలు,వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారని, వీటిని తొలగించి రోడ్డు వేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ను కోరామని చెప్పారు. కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు వారి వెంట ఉన్నారు.

మార్చినాటికి రివర్ ఫ్రంట్ పనులు పూర్తి
- కమిషనర్ రాహుల్ మీనా

వచ్చే మార్చినాటికి రివర్ ఫ్రంట్ పనులు పూర్తవుతాయని నగరపాలకసంస్థ కమిషనర్ రాహుల్ మీనా చెప్పారు. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు. ప్రజలు కూర్చోడానికి స్టేజి కూడా ఏర్పాటు చేస్తున్నారని, అందరు ఎంజాయ్ చేస్తారని ఆయన చెప్పారు.

# అధికారులను ఆశ్రయించగా పెద్దరికం పేరుతో వెలివేతా?






నిర్భయంగా నిలిచిన ఆదివాసి సంక్షేమ పరిషత్ %-% బాధితులకు న్యాయం కావాలంటూ తీవ్ర ఖండన

**రంపచోడవరం, నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం నరసాపురం ప్రాంతంలోని మెటల్ క్వారీ కార్యకలాపాల వలన గ్రామంలో ఇళ్లకు పగుళ్లు ఏర్పడి, కూలిపోయే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో న్యాయం కోరుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వద్దకు దరఖాస్తు చేసిన దిరిసనపల్లి గ్రామానికి చెందిన బల్లెం గంగాభవాని కుటుంబాన్ని గ్రామం నుంచి వెలివేయడానికి కొందరు పెద్దమనుషులు ప్రయత్నించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం అని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబం ఇప్పటికే పోలీసులకు, ఐటీడీఏ కార్యాలయానికి ఫిర్యాదు చేసినప్పటికీ, సమస్యను ఎదిరించేందుకు బదులుగా వారిని సామాజికంగా ఒంటరిగాచేయడానికి ప్రయత్నించడం అత్యంత అన్యాయం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డీజీపీ, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి మరియు డైరెక్టర్, ఏలూరు రేంజ్ డీఐజీ, కలెక్టర్, జిల్లా ఎస్పీ మొదలైన శాఖలకు పోస్టు మరియు మెయిల్ ద్వారా ఈ రోజు విధివంతంగా ఫిర్యాదులు పంపినట్లు శ్రీను తెలిపారు. ఆదివాసి ప్రాంతాల్లో నాన్ ట్రైబల్ అక్రమ వ్యాపారాలు పెరుగుతుండటం వలన స్థానిక ఆదివాసులు తమ న్యాయబద్ధమైన హక్కులను కోల్పోతున్నారని ఆయన తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది మభ్యపెట్టే వ్యక్తులు డబ్బుతో ప్రభావితం చేసి, గ్రామంలో విభేదాలు రెచ్చగొడుతున్నారని చెప్పారు. సమస్యలు చెప్పుకునే హక్కు కూడా లేని విధంగా వారిని అణగదొక్కే ధోరణి పెరుగుతుండటంపై ఆయన మండిపడ్డారు.

చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు?

కుంజా శ్రీను వివరించిన చట్టపరమైన అంశాలు ఇవి:

భారత శిక్షాస్మృతి ప్రకారం కేసులు:

1.) వేధింపులు, బెదిరింపులు %-% సెక్షన్ 506
వ్యక్తిని భయపెట్టడం, బెదిరించడం వంటి చర్యలకు.

2.) పరువునష్టం %-% సెక్షన్ 500
అసత్య ఆరోపణలు చేసి వ్యక్తి ప్రతిష్ఠను దెబ్బతీసినప్పుడు.

3.) అక్రమ సమావేశం %-% సెక్షన్ 143 / 149
చట్టవిరుద్ధంగా గుమిగూడి బహిష్కరణను అమలు చేయడానికి ప్రయత్నించినప్పుడు.

4.) శారీరక దాడులు / గాయాలు
సెక్షన్ 323 %-% గాయపరచడం
సెక్షన్ 324 %-% ఆయుధాలతో గాయపరచడం
సెక్షన్ 325 %-% తీవ్ర గాయాలు

5.) బలవంతపు వసూళ్లు %-% సెక్షన్ 384
బెదిరించి డబ్బు తీసుకోవడం.

6.) సామూహిక నేరాల్లో పాల్గొనడం %-% సెక్షన్ 34 / 149

7.) అనుసూచిత జాతి/వర్గాల నిరోధక చట్టం సెక్షన్ 3(1)(జడ్ఏ)
సామాజిక బహిష్కరణ, ఆర్థిక బహిష్కరణ, ఉపాధి లేదా సేవలకు నిరాకరించడం వంటి చర్యలకు.

ఆదివాసులు జాగ్రత్తగా ఉండాలని సూచన

నాన్ ట్రైబల్స్ పన్నే కుట్రలకు లోనవకుండా, ఒక్కో కుటుంబాన్ని ఒకరినొకరు దూరం చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని, సోషల్ బహిష్కరణ లాంటి దుర్మార్గాలను వదిలి ఐక్యతగా ఉండాలని శ్రీను పిలుపునిచ్చారు.




## ఘనంగా అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం

నేటి బాలలే రేపటి పౌరులు..?

**అనంతగిరి నవంబర్ 20 (అఖండ భూమి ):** అనంతగిరి మండలంలోని చిలకలగెడ్డ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవ కార్యక్రమం పాఠశాల సహోపాధ్యాయులు నరాజి. మల్లేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిల్లో.నోకుల్, మల్లేశ్వరరావు శ్రీదేవి మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండని వారంతా బాలలే. బాలల, పోషణ, సమగ్రాభివృద్ధి తల్లిదండ్రుల కనీస బాధ్యత బాలల హక్కులు, బాధ్యతలను ఐక్యరాజ్యసమితి 1989 లో ప్రతిపాదించిందని,ఇవి ప్రపంచంలోని బాలల, యువకుల హక్కులు భారత ప్రభుత్వం ఈ పత్రాన్ని 1992లో ఆమోదించిందన్నారు. అందులో భాగంగా స్వేచ్ఛతో కూడిన భావవ్యక్తీకరణ హక్కు,హామీ దూషణల నుంచి రక్షణ,సురక్షిత సౌకర్యవంతమైన గృహాలు,నాణ్యమైన విద్య పొందడం, అర్హతలను పెంపొందించుకోవడం,వారసత్వం విశ్వాసాల మీద గర్వంగా ఉండుట,హింస లేకుండా జీవించడం,పొరపాట్లు చేయడం, సరిదిద్దుకునే అవకాశాన్ని పొందే,ఆరోగ్య పరిరక్షణ, కనీస ఆరోగ్యం, తాగునీరు అందరికీ లభించడం,ఆర్థిక దోపిడి నుంచి రక్షణ వంటి మొదలగు హక్కులను బాల, బాలికలు వర్తిస్తాయని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయులు జమితి లక్ష్మణమ్మ, పట్టాసి వనిత మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పొరుగువారి హక్కుల దేశవ్యాప్త ఉద్యమం”లి పోస్టర్ ఆవిష్కరణ



**యర్రగొండపాలెం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నవంబర్ 21-30 వరకు నిర్వహించనున్న పొరుగువారి హక్కుల ఉద్యమాన్ని ఎర్రగొండపాలెంలో అమీరె ముఖామి జనాబ్ రసూల్ సాహెబ్ చేతుల మీదుగా పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ... కుంచించుకు పోతున్న మానవ సంబంధాలు పెంపొందించుటకు, ఏకాంత జీవితానికి అలవాటు పడుతున్న ప్రజల్లో పరస్పర మానవ సంబంధాలు పెంచుటకు, ప్రజలలో సామాజిక చింతన పెంచేందుకు జమాఅతె ఇస్లామి హింద్ దేశవ్యాప్తంగా నవంబర్ 21-30 మధ్య “పొరుగువారి హక్కుల ఉద్యమం” నిర్వహిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఇరుగుపొరువారితో సత్సంబంధాలు, ఇచ్చిపుచ్చుకునే పూర్వ సాంప్రదాయాలు పరస్పర సహాయసహకారాలు, అన్యోనతలు కలిగించుటకు వివిధ రూపాల్లో ఉద్యమాన్ని ప్రజల్లో తీసుకుని పోతామని, ఖుర్ఆన్ తాకీదు చేసిన, ప్రవక్త ప్రవచనాల్లో ఉద్భోదించిన పొరుగువారి హక్కులు బాధ్యతగా స్వీకరించమని ముస్లిం సమాజాన్ని కోరుతామని తమ చుట్టుపక్కల ఉన్న అన్ని మతాల వారితో నిష్కల్మష సంబంధాలు కలిగిస్తామని జనాబ్ రసూల్ సాబ్ తెలిపారు. ఇరుగు పొరుగు కలిసి ఉండటం ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఈ ఉద్యమ నిర్వహణకు హఫీజ్ సలీం సాబ్ కన్వీనర్ గా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానికంగా ప్రతీ ఏరియాలో, కళాశాలల్లో, పాఠశాల ప్రాంగణాల్లో పొరుగువారి బాధ్యతలు గుర్తు చేస్తామని, శుక్రవారం ప్రసంగాల్లో, కార్నర్ మీటింగుల్లో పొరుగవారి హక్కులు, సంబంధ బాంధవ్యాల ఆవశ్యకత వివరిస్తామన్నారు. కార్యక్రమంలో హఫీజ్ సలీం, సయ్యద్ గఫార్, షేక్ రఫీ, అతహర్ బాష, అద్నాన్ సహా ముఖామి జమాత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా దివ్యాంగులకు శుభవార్త

నియోజకవర్గానికి 10 చొప్పున మోటారు స్కూటీల మంజూరు

?జీవో నెం.10 ప్రకారం అర్హులైన దివ్యాంగుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు,వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె. కవిత



**?పాడేరు, నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** శారీరక విభిన్న ప్రతిభావంతుల రాకపోకల సౌలభ్యం, స్వయం ప్రతిపత్తిని పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జీవో యం.యస్.నెంబర్: 10 ప్రకారం జిల్లాలోని అర్హులైన దివ్యాంగులకు నియోజకవర్గానికి 10 చొప్పున మోటారు మూడు చక్రాల వాహనాలను (స్కూటీలు) మంజూరు చేయనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె. కవిత ప్రకటించారు. ?ఈ వాహనాల కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అర్హులు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు నవంబర్ 25లోపల దరఖాస్తు చేసుకోవాలన్నారు, ?దరఖాస్తు చేసుకోవాలనుకునే దివ్యాంగులు ఈ క్రింది నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి ?దరఖాస్తు తేదీ నాటికి 18 సంవత్సరాల పైబడి 45 సంవత్సరాల లోపు ఉండాలి, సదరం ధృవీకరణ పత్రం ప్రకారం కాళ్ళలో (లోయర్ లింబ్స్) వైకల్యం 70% లేదా అంతకంటే ఎక్కువ వికలత్వం కలిగి ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం గరిష్టంగా మూడు లక్షలు మించకూడదు. మోటార్ వాహన చట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. అభ్యర్థి పేరు మీద సొంతంగా రెండు/మూడు/నాలుగు చక్రాల మోటరైజ్డ్ వాహనం ఉండకూడదు. సహాయక పరికరం లేకుండా నడవగలిగే వ్యక్తులు ఈ పథకానికి అనర్హులు. ?వేతనం పొందుతూ కనీసం ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారు సంబంధిత ధృవీకరణ పత్రాన్ని తప్పక జతపరచాలి. ?గతంలో చేసిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవని, అర్హులైన అందరూ ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులను నమ్మకుండా, మోసపోకుండా అత్యంత జాగ్రత్త వహించాలని కోరారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

కరాటే చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరు పాండురాజు



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** యువత చెడు వ్యసనాలు బారిన పడకుండా పాము ఎంచుకున్న రంగాల్లో అత్యుత్తమ స్థాయికి చేరుకోవాలని పాండు కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ కొఫుకాన్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరుపాండురాజు పిలుపునిచ్చారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పాండు కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాకూరు పాండురాజు మాట్లాడుతూ ఉద్యోగాల్లో రాజకీయ సేవలో వివిధ వృత్తుల్లో శిక్షణ పొంది ఉపాధి పొందుతున్న వారందరూ అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. అలాగే ప్రభుత్వాలు నిరుద్యోగి యువతను గుర్తించి శిక్షణ ఇచ్చి ఉపాధిని గిరిజన ప్రాంతంలోనే కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కుర్ర గణేష్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సూర్య ప్రకాష్ కరాటే ఇన్స్ట్రక్టర్ బుజ్జిబాబు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రాంబాబు గెస్ట్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

# 24న కామ్రేడ్ మాకిరెడ్డి రామనాయుడు సంతాప సభ

సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ




**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు సంతాప సభ ఈ నెల 24న గొలుగొండ మండలం చోద్యం లో నిర్వహించినట్లు భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ తెలిపారు. చోద్యం నిర్వహించే సంతాప సభకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, జాతీయ సమితి సభ్యులు జీవీ సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సంతప సభకు అల్లూరి జిల్లాలో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని సంఘాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై రామనాయుడు సంతాప సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# అనారోగ్యంతో ఉన్న నాని బాబుకి

ఆర్థిక సహాయం అందించిన ఫర్ పూర్ ఆర్గనైజేషన్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మర్రిపాలెం గ్రామానికి చెందిన సంకపల్లి నాను బాబు బ్రెయిన్ స్ట్రోక్ కి గురి అయ్యి అనారోగ్యంతో బాధపడుతున్నందున ఫర్ పూర్ ఆర్గనైజేషన్ గ్రూపు సభ్యులు అయిన చిట్టియ్య పూడి మల్లయ్య పల్లా మాణిక్యాలరావు నాతవరం మండలం వీఆర్వోల సంఘం అధ్యక్షులు దొండ సత్తిబాబు రెళ్ళు సోమరాజు కలసి నాని బాబుని పరామర్శించి తన ఆరోగ్య వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం తన చికిత్స నిమిత్తం రెండు లక్షల 50 వేల రూపాయలు ముఖ్య మంత్రి సహాయ నిధి కింద అప్లై చేసుకోవడానికి ఆసుపత్రి యాజమాన్యంతో బిల్లులు మరియు డిశ్చార్జ్ గురించి మీరు మాట్లాడటం జరిగింది కుటుంబ సభ్యులు స్నేహాంజలి ఫర్ పూర్ ఆర్గనైజేషన్ వారికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# మాజీ మంత్రి సంగిత వియ్యంకుడు మృతి.



**ఆలమూరు,నవంబర్ 20(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపళ్లకు చెందిన మాజీ మంత్రి సంగిత వెంకటరెడ్డి వియ్యంకుడు దొడ్డా పుల్లయ్య(90) గురువారం వృద్ధాప్యంతో మృతి చెందారు.సంధిపూడి గ్రామానికి చెందిన పుల్లయ్య ఏకైక కుమారుడు, టిడిపి నాయకుడు సుబ్బారావుకు సంగిత రెండవ కుమార్తె సావిత్రితో వివాహం జరిగింది.రైతుగా పుల్లయ్య ఈ ప్రాంతంలో మంచి గుర్తింపు ఉంది.సంధిపూడి,పినపళ్ల పక్కపక్క గ్రామాలు కావడంతో పుల్లయ్య తరుచుగా సంగిత వెంకటరెడ్డిని కలుస్తూ పుల్లయ్య సన్నిహితంగా ఉండేవారు. ఈయనకు కుమారుడు సుబ్బారావుతో పాటు నలుగురు కుమార్తెలు ఉన్నారు.పుల్లయ్య మృతికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు తదితర నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే సుస్థిరాభివృద్ధి సాధ్యం.




ఎంపీడీవో జీవిడి ప్రసాద్.

**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పంచాయితీల్లో పరిసరాల పరిశుభ్రత తోనే పచ్చని పంచాయితీలను తయారు చేసుకోవాలని ఆ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జీవిడి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో బాబురావు లు అన్నారు. కొయ్యూరు మండలంలోని అన్నీ గ్రామ పంచాయితీల కార్యదర్శులు (విఓఏ) లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామాల్లో ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత పై ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో బాబురావు, మరియు కె టి నాయుడు లు సుస్థిరాభివృది లక్ష్య సాధనకు కీలకమైన పరిశుభ్రత పచ్చధనం, పంచాయితీ ల సాధన దిశగా డ్వాక్రా మహిళలు మరియు విఓ ఏ లకి ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో ల ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన వాటిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా చెత్త తాయారు దశ నుండి సంపద పొందడానికి ప్రతి దశలోనూ కీలకంగా ఉండే తడి - పొడి చెత్తగా వేరుచేయడం దానిని తిరిగి స్వచ్ఛ రాయబారి/క్లాప్ మిత్రాలకి అందజేయటం జరగాలని తద్వారా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పడి ప్రజారోగ్యం బాగుండేలా ఈ సమావేశంలో ఎంపీడీవో తెలియజేసారు. అనంతరం ముఖ్య శిక్షాకులు బాబురావు మరియు కె టి నాయుడు శిక్షనార్ధులకు ఉద్దేశించి పలు కీలక అంశాలను తెలియజేసారు.

## పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్ నాథన్ ను కలిసిన శాసనసభ్యులు గొల్లపల్లి..



**యానాం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** యానాం శాసన సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ గురువారం పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్ నాథన్ కలిసి పలు అంశాలపై చర్చించడం జరిగింది. దరియాలతిప్ప ఐలాండ్ నెంబర్ 3 సమీపంలో ఆగస్టు నెలలో జరిగిన గ్యాస్ లీకేజీ జరిగి భారీ ఎత్తున మంటలు వ్యాపించడం జరిగిందని ఈఘటనకి సంబందించి దరియాలతిప్ప గ్రామ ప్రజలు సుమారు 38 రోజుల పాటు రాజకీయాలకి అతీతంగా శాంతియుతంగా ధర్నా చేయడం జరిగిందని, ప్రభుత్వం ప్రజలు సహనాన్ని పరీక్షించడం తగదని సమస్య యానంలో జరిగింది కాబట్టి యానాం ప్రజలకు ముందుగా న్యాయం చేయాలని కైలాసనాద్ ని కోరిన శాసనసభ్యులు గొల్లపల్లి...సమస్యపై సానుకూలంగా స్పందించిన కైలాస్ నాదన్ పుదుచ్చేరి కలెక్టర్ కులోత్తుంగన్తో మాట్లాడారని, కలెక్టర్ యానం వెళ్లి గ్యాస్ లీకేజీ ఘటన కి సంబందించి ఒ.ఎన్.జి. సి సంస్థతో పాటు లోకల్ ఎమ్మెల్యే సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి పూర్తిస్తాయి దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని కైలాసనాదన్ కలెక్టర్ కు ఆదేశాలు జారీచేశారు. అతి త్వరలోనే కలెక్టర్ యానాం వచ్చి దర్యాప్తు చేయనున్నారని గొల్లపల్లి తెలిపారు. అదేవిదంగా మాస్టర్ ప్లాన్ కి సంబంధించి వివరాలు కోరగా మరో రెండు-మూడు నెలల్లో పూర్తవుతుందని కైలాష్ నాదన్ చెప్పారని గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.

## ఆదివాసీ హక్కుల కోసం ఐక్యంగా ముందుకు

డి.ఎన్.పాలెంలో భారత ఆదివాసీ పార్టీ సభ్యత్వ కార్యక్రమం ఘనంగా



**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవుపట్నం మండలంలో డి.ఎన్.పాలెం పంచాయతి ఆదివాసీ హక్కుల సాధన, రాజకీయ శక్తీకరణ, రిజర్వేషన్ పరిరక్షణ లక్ష్యంగా భారత ఆదివాసీ పార్టీ ఆధ్వర్యంలో డి.ఎన్.పాలెం పంచాయతీలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని పంచాయతీ అధ్యక్షురాలు మిరతివాడ పోసి రత్నా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మిరతివాడ కృష్ణ రెడ్డి సమన్వయం చేశారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత ఆదివాసీ పార్టీ రంపచోడవరం ఇంచార్జి మద్దేటి అంజిరెడ్డి మాట్లాడుతూ ఆదివాసీ రిజర్వేషన్ నష్టం, హక్కుల కోత, రాజకీయ ప్రయోజనాల కోసం జరుగుతున్న కుట్రలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రాజకీయ పార్టీల చర్యల వల్ల ఆదివాసీ రిజర్వేషన్లు నష్టపోయాయని, ఈ పరిస్థితిని మార్చేది ఆదివాసుల ఐక్యతే అని ఆయన స్పష్టం చేశారు. ఆదివాసీ పార్టీ బలోపేతమే హక్కుల రక్షణ మద్దేటి అంజిరెడ్డి అంజిరెడ్డి మాట్లాడుతూ "మీరు ఆశిస్తున్న ఏ పదవి అయినా సరే, ఆ పదవిని భారత ఆదివాసీ పార్టీ నుంచి పోటీ చేస్తేనే నిజమైన హక్కులు, చట్టాలు మీకు సాధ్యం అవుతాయి. ఆదివాసీ స్వరాన్ని నిజమైన ప్రజాస్వామ్యంలో వినిపించేది ఈ పార్టీ మాత్రమే" అని పేర్కొన్నారు. ఆదివాసీ సమాజం రాజకీయంగా బలోపేతం కావాలంటే పెద్దఎత్తున సభ్యత్వాలు తీసుకుని పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సభ్యత్వాలను మండల ప్రధాన కార్యదర్శి మిరతివాడ కృష్ణ రెడ్డి వద్ద అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

**పార్టీలో భారీగా చేరికలు**

ఈ సమావేశంలో పలువురు స్థానిక నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భారత ఆదివాసీ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కుండ్ల సన్యాసిరెడ్డి, మిరతివాడ పోసి రత్నా రెడ్డి (అధ్యక్షురాలు), మిరతివాడ చక్రరెడ్డి, ఇల్లా ఆదిరెడ్డి, మూర్ల రామకృష్ణరెడ్డి, మిరతివాడ గణేష్ కుమార్ రెడ్డి, మిరతివాడ రవితేజ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంతో డి.ఎన్.పాలెం పంచాయతీలో పార్టీ బలోపేత దిశగా ఒక కొత్త ఊపు మొదలైనట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## చెర్వుగట్టులో మార్పు..!!!

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**నార్కట్పల్లి మండలం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రం, తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం (ఎల్లారెడ్డిగూడెం)చెర్వుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మార్పు మొదలు.ప్రతి గురువారం మన గుడి.. స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమానికి ఈవో సాల్వాది మోహన్ బాబు శ్రీకారం చుట్టారు.ఆలయంలో చెత్త ఇక నుంచి ఎక్కడపడితే అక్కడ వేయకుండా దృష్టి సరించిన ఈవో.పవిత్రమైన పుష్కరిణిని భక్తులు అపవిత్రం చేయకుండా సహకరించాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యానికి సన్మానం...!!!




**చండూరు మండలం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ బస్సు ప్రచార యాత్రలో భాగంగా బుధవారం చండూరు మున్సిపాలిటీ చేరుకున్న సందర్భంగా చండూరులో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను స్థానిక కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మున్సి పాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం ఉన్నారు...

# గత ప్రభుత్వ అనధికార విలీనం నాలుగు గ్రామాలకు శాపంగా మారింది : ప్రత్తిపాటి

గణపవరం, పసుమర్రు, మానుకొండవారిపాలెం, దండమూడి గ్రామాలు గత పాలకుల నిర్లక్ష్యం, దోపిడీతో అభివృద్ధికి దూరమయ్యాయి.

పసుమర్రు గ్రామ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.30లక్షలు మంజూరయ్యాయి.

పలు గ్రామాలకు ఉపయోగపడే లిఫ్ట్ ల పునరుద్ధరణపనులకు త్వరలోనే టెండర్లు.

పసుమర్రులో రూ.20 లక్షలతో చేపట్టే అభివృద్ధిపనులు.. రూ.6లక్షలతో వేసే గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి గ్రామస్తులు, కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.









**చిలకలూరిపేట నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** గత ప్రభుత్వం, గత అవినీతి మంత్రి గణపవరం, పసుమర్రు, మానుకొండవారిపాలెం, దండమూడి గ్రామాల్ని గాలికి వదిలేశారని, స్వప్రయోజనాల కోసం ఆనాడు అనధికారికంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి పబ్బం గడుపుకున్నారు గానీ, గ్రామాల అభివృద్ధి, ప్రజాసమ్యల్ని పట్టించుకోలేదని మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం ఆయన కూటమి నాయకులతో కలిసి పసుమర్రులో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

**అటో... ఇటో తేలక ఆరున్నరేళ్లు అభివృద్ధికి దూరమయ్యాయి..**

అనధికార మున్సిపల్ ఎన్నికలతో అటు పంచాయతీ, ఇటు మున్సిపల్ నిధులు లేక నాలుగు గ్రామాలు ఆరున్నరేళ్లపాటు అభివృద్ధికి దూరమయ్యాయని, వైసీపీ పాలన ప్రజలకు శాపంగా మారిందని ప్రత్తిపాటి చెప్పారు. పసుమర్రు గ్రామానికి మరీ ఎక్కువగా అన్యాయం జరిగిందన్న ఆయన.. స్థానిక రైతుల్ని కూడా దోచేశారన్నారు. పసుమర్రు గ్రామ ప్రజలకు తాగునీరు అందించేందుకు రూ.30లక్షల నిధులు మంజూరు చేయించారని, త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. సాంకేతికంగా ఇంకా పసుమర్రు పంచాయతీగా గుర్తించనప్పటికీ.. పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ.. ప్రజల బాధలు గమనించి నిధులు మంజూరు చేయించినట్టు ఆయన చెప్పారు.

**మంత్రి లోకేశ్ సహకారంతో అభివృద్ధికి నిధులు మంజూరు..**

విద్యాశాఖ మంత్రి లోకేశ్ సహకారంతో గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి రూ.10లక్షలు, ఉర్దూ ప్రైమరీ స్కూల్ కు రూ.10 లక్షలు మంజూరు అయ్యాయని.. ఆ పనులతో పాటు రూ.6లక్షలతో నిర్మించే గ్రావెల్ రోడ్డు పనులకు నేడు శంఖుస్థాపన చేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్ల సమస్యపై జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడానన్న ప్రత్తిపాటి.. త్వరలోనే వాటికి సంబంధించిన టెండర్లు పిలవనున్నట్టు చెప్పారు. పసుమర్రులో 6వేల ఎకరాలకు సాగునీరు, గ్రామానికి తాగునీరు అందించే రెండు లిఫ్ట్ లతో పాటు, ఇతర గ్రామాల్లోని లిఫ్ట్ లను కూడా శరవేగంగా పునరుద్ధరిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. గత ప్రభుత్వంలో అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిన నాలుగు గ్రామాలను కూటమిప్రభుత్వ సహకారంతో పూర్తిగా బాగుచేస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,

**జనసేన ఇంచార్జి తోట రాజారమేష్,**

మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, టీడీపీ నాయకులు జాలాది సుబ్బారావు, శ్రీనివాసరావు, గద్దె చౌదరి, చైతన్య, కిషోర్, శరత్, రఫీ, గ్రామ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమిప్రభుత్వ సహకారంతో రూ.34 లక్షలతో ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించాం : ప్రత్తిపాటి







గత అవినీతి మంత్రి డబ్బుయావలో పడి ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా విస్మరించారు

విషపూరిత మద్యాన్ని ఏరులై పారించి.. స్వచ్ఛమైన తాగునీటి సరఫరాను నిర్లక్ష్యం చేశారు

కూటమినాయకులతో కలిసి గణపవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి ఫిల్టర్ బెడ్లు పరిశీలించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

త్వరలోనే ఎంపీ కృష్ణదేవరాయలుతో కలిసి ఫిల్టర్ బెడ్లు ప్రారంభిస్తామన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడలేని గత పాలకులు, విషపూరిత కల్తీ మద్యాన్ని ఏరులై పారించి అమాయకుల ప్రాణాలు తీసి తమ ఖజానా నింపుకోవడంలో మాత్రం ప్రపంచస్థాయిలో పేరుపొందారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 30 వేల జనాభా ఉన్న గణపవరం గ్రామానికి పరిశుభ్రమైన తాగునీరు అందించడం గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రికి చేతకాలేదన్న ప్రత్తిపాటి.. డబ్బు యావతో ప్రజల ప్రాణాల్ని గాలికి వదిలేసి, ఆరోగ్యశాఖను అనారోగ్యానికి కేరాఫ్ గా మార్చారని మండిపడ్డారు. గురువారం ఆయన కూటమినాయకులతో కలిసి గణపవరం గ్రామ తాగునీటి అవసరాలకోసం ఏర్పాటు చేయించిన తాగునీటి ఫిల్టర్ బెడ్లను పరిశీలించారు. వాటి పనితీరును గమనించిన ప్రత్తిపాటి.. అనంతరం ప్రజలతో మాట్లాడి నీటి సరఫరాపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**డబ్బుయావ తప్ప ప్రజల గురించి ఆలోచించలేదు**

అవినీతి మంత్రి చేతిలో ఆరోగ్య శాఖ ఉన్నాకూడా ఏనాడూ ప్రజల కనీస అవసరమైన తాగునీటిని కూడా అందించలేకపోయారని, తమ జేబులు నింపే పనులకు మాత్రమే ప్రాధాన్యమిచ్చి.. డబ్బుయావతో చివరకు గెలిపించిన ప్రజల్ని గాలికి వదిలేశారన్నారు. డబ్బుయావ తప్ప గత పాలకులకు ఏనాడూ ప్రజల ఆరోగ్యం.. వారి సుఖసంతోషాలు గుర్తురాలేదని ప్రత్తిపాటి తెలిపారు.

**34 లక్షలతో తాగునీటి సమస్య పరిష్కరించాం...**

కూటమిప్రభుత్వం వచ్చాక ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించేందుకు రూ.34 లక్షల నిధులు కేటాయించి నూతన ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ సహకారంతో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారమైందన్నారు. సాంకేతిక సమస్యల్ని అధిగమించి మరీ కృష్ణతేజ ప్రజలకు మేలు చేశాడన్నారు. తాగునీటి సరఫరా పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో చేర్చామని, భవిష్యత్ లో నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ప్రత్తిపాటి తెలిపారు. ఎంపీ కృష్ణదేవరాయలుని సంప్రదించి, వారితో కలిసి త్వరలోనే నూతన ఫిల్టర్ బెడ్లు ప్రారంభిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. స్థానిక రాజీవ్ గాంధీ కాలనీ వాసుల సమస్యల్ని జనసేన ఇన్ ఛార్జ్ తోట రాజా రమేశ్ తన దృష్టికి తీసుకొచ్చారన్న ప్రత్తిపాటి.. కాలనీ వాసులకు త్వరలోనే శ్మశాన వాటికకు అవసరమైన స్థలం కేటాయించేలా చూస్తామన్నారు. అదే విధంగా రోడ్లు, డ్రైనేజ్ లను నిర్మించేలా అధికారులకు తగిన ఆదేశాలిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. ఫిల్టర్ బెడ్ల పరిశీలనకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, పెంటేల శేషయ్య, వలేటి హిమవంతరావు, కెల్లంపల్లి ఆచయ్య, ఎంపీడీవో స్వరూపరాణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి సేవ దానం రెండు ప్రాంతాల్లో రెండు మహోత్సవాలకు కంబాల శ్రీనివాసరావు హాజరు

సాయిబాబా అన్నసమారాధనకు ?2,50,000

కుంభాభిషేకానికి ?1,00,000 విరాళం





**గోకవరం, నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కార్తీక మాసం భక్తి, సేవ, దాన ధర్మాల ఔన్నత్యంతో నిండిపోతున్న వేళ, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఒకే రోజు రెండు పవిత్ర కార్యక్రమాల్లో పాల్గొని, మొత్తం మూడున్నర లక్షల రూపాయల విరాళాలతో ప్రత్యేక సేవలను అందించటం విశేషం. సాయిబాబా ఆలయం వద్ద కార్తీక అన్న సమారాధన %-?%2,50,000 విరాళం కోరకొండలోని రాజమహేంద్రవరం రహదారి వద్ద ఉన్న సాయిబాబా ఆలయం ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా గురువారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు ముందుగా పూర్ణ ఆదరణతో స్వాగతం పలికారు. ఆలయంలో సాయి బాబా దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ "మూడు గురువారాల పాటు అన్నసమారాధన కార్యక్రమాన్ని నా సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి అయిన మొత్తం ఖర్చు రెండు లక్షల యాభై వేలు రూపాయలను కమిటీ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, కూటమి నాయకులు దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర, కటకం చలం, దేశాల నరేష్, నాగ రమేష్, వీరాంజలి, కర్రి సూర్య మణికంఠ, మాదే హనుమంత్, దోసపాటి సుబ్బారావు, తాటికొండ సురేష్, మండే గౌతమ్, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహమూర్తి, పలకం శెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడ సాగర్ తీరంలో 50వ మహా కుంభాభిషేకం %- ?%1,00,000 విరాళం**



అదే రోజు కాకినాడ బీచ్ రోడ్డులోని సాగర తీరాన శ్రీ మంగళాంబికా సమేత శ్రీ ఆదికుంభేశ్వర స్వామి ఆలయంలో ఒక కోటి ఎనిమిది లక్షల శివలింగాలకు జరిగిన 50వ మహా కుంభాభిషేకం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు కంబాల శ్రీనివాసరావు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, నిర్వాహకులు పూర్ణకలశంతో స్వాగతించి, శాలువాలు కప్పి, పూలమాలతో సత్కరించారు. స్వామివారి దర్శనం అనంతరం మహా అభిషేకాలు, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఈ పుణ్యకార్యానికి ఒక లక్ష రూపాయల విరాళాన్ని కంబాల శ్రీనివాసరావు కమిటీకి అందించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర, దేశాల నరేష్, నాగ రమేష్, వీరాంజలి, కర్రి సూర్య మణికంఠ, మాదే హనుమంత్, దోసపాటి సుబ్బారావు, తాటికొండ సురేష్, మండే గౌతమ్, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహమూర్తి, పలకం శెట్టి శ్రీను, అంబటి శ్రీను, ధార శ్రీను, నెల్లి శ్రీను, రాంబాబు, కాకర దుర్గారావు, నందూరి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

**సేవాభావంతో నిలుస్తున్న కంబాల శ్రీనివాసరావు**

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని, పెద్ద ఎత్తున దానధర్మాలు చేయడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానిక భక్తులు, కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

అఖండ భూమి

శుక్రవారం 21 - 11 - 2025

# కామారెడ్డి జిల్లా కేంద్రం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** 58 వ గ్రంథాలయ జాతీయ వారోత్సవాలలో పాల్గొన్న మంత్రి సీతక్క (దనసరి అనసూర్య ) కామారెడ్డి జిల్లా కేంద్రం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ఇందిరా గాంధీ స్టేడియంలో ఇండోర్ స్టేడియం, ఏఎంసి కామారెడ్డిలో వివిధ పనులకు శంకుస్థాపన. వృద్ధాశ్రమం ప్రారంభోత్సవం 58వ గ్రంథాలయ వారోత్సవాలలో మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపి సురేష్ షట్కర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు ఎస్పి చైతన్య రెడ్డి, గ్రంథాలయ ఛైర్మెన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి లతో కలసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటగా జిల్లా కేంద్రం లోని ఇందిరా గాంధీ స్టేడియంలో పాల్గొన్నారు.

1.కామారెడ్డి మునిసిపాలిటీలో అభివృద్ధి పనులు

ఇందిరా గాంధీ స్టేడియంలోని ఇండోర్ స్టేడియం నిర్మాణానికి

టి యు ఎఫ్ ఐ డి సి కింద:

అంచనా మొత్తం రూ.8.00 కోట్లతో ముఖ్యమైన ఇండోర్ స్టేడియం నిర్మాణం (బ్యాడ్మింటన్ కోర్టు, ఇండోర్ క్రీడలు, స్క్వాష్ కోర్టు, రైఫిల్ రేంజ్), ఎంట్రన్స్ ప్లాజా నిర్మాణం, ఇందిరా గాంధీ స్టేడియం కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణం పార్కింగ్ ప్రాంతానికి ఇంటర్ లాకింగ్ పేవర్ బ్లాక్ లను అందించడం..

పచ్చదనాన్ని అందించడం,

ఇండోర్ స్టేడియం వైశాల్యం: 35%ఇ%60 మీటర్లు (2100 చ.మీ).

2.కామారెడ్డి మునిసిపాలిటీలో టి యు ఎఫ్ ఐ డి సి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు.

అంచనా మొత్తం రూ.9.58 కోట్లతో ముఖ్యమైన భాగాలు

ఎ) సిసి రోడ్లు.

బి) సిసి డ్రెయిన్లు / తుఫాను నీటి డ్రెయిన్లు

సి) బిటి రోడ్లు

డి) ఇతర అభివృద్ధి పనులు పరిశీలించారు.

కామారెడ్డి మార్కెట్ యార్డ్‌లో ఏఎంసి కింద టాయిలెట్ బ్లాక్ నిర్మాణం, కాంపౌండ్ వాల్ దెబ్బతిన్న ర్యాంప్‌ల నిర్మాణం.

పనులకు 51 లక్షలతో నిర్మాణాలకు శంకుస్థాపన లు చేశారు. ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించి 96 లక్షల వ్యయంతో వృదాశ్రమాన్ని నిర్మించడం జరిగిందని అన్నారు. వృద్ధఆశ్రమానికి ఇల్చి పూర్ గ్రామ శివారు నందు రెండు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు..నీరాశ్రులైన వయోవృద్ధుల కోసం ఈ వృద్ధాశ్రమాన్ని ప్రభుత్వం నిర్మించడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా మంత్రి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ,మెంబర్ ఆఫ్ పార్లమెంట్ జహీరాబాద్ సురేష్ షెట్కర్ ,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర వీరందరూ వృద్ధులతో కలిసి సహబంతి భోజనం చేసి ఆవరణలో మొక్కలు నాటారు. గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రీడింగ్ రూమ్ ప్రారంభించి మంత్రి సీతక్క ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "గ్రంథాలయాలు విజ్ఞాన గని. పుస్తకాల పఠనం వ్యక్తిత్వ వికాసానికి, సామాజిక చైతన్యానికి, ప్రజాస్వామ్య బలపరచడానికి బలమైన పునాది" అని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలు, పల్లెల్లో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి విద్యార్థి, యువకుడు గ్రంథాలయాలను వినియోగించుకోవాలనిడిజిటల్ లైబ్రరీలు, ఈ-లెర్నింగ్ సౌకర్యాలను మరింతగా విస్తరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రంథాలయ అభివృద్ధి కార్యక్రమాలు, పఠన ప్రచారాలు, పుస్తక ప్రదర్శనలు నిర్వహించగా, స్థానిక ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు గ్రంథాలయాల ప్రాధాన్యం, పఠన సంస్కృతి విస్తరణపై అందరినీ చైతన్యపరుస్తూ, ఈ వారోత్సవాలను విజయవంతం చేసిన అధికారులు, సిబ్బంది, పౌరులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.

# కామారెడ్డి పట్టణం బతుకమ్మ కుంటలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**235 వాహనాలు స్వాధీనం..**

**200 మంది సిబ్బందితో ఉదయం 4 గంటల నుండి తనిఖీలు..**

**కామారెడ్డి ఏ ఎస్ పి బి. చైతన్య రెడ్డి ఐపిఎస్ గారి ఆద్వర్యములో ప్రజల సంరక్షణ, భద్రతకై ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం..**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రజల భద్రతకోరుకుంటూ శాంతి భద్రతలతో కూడిన సమాజాన్ని అంధించడానికి పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తుంది. అందులో బాగముగానే ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ వంటి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా యస్ పి యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ తెలిపారు. కామారెడ్డి ఏ.ఎస్.పి బి. చైతన్య రెడ్డి ఆద్వర్యములో ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం గురువారం ఉదయం 4 గంటల నుండి సుమారు 200 లకు పైగా సిబ్బందితో కామారెడ్డి పట్టణం బతుకమ్మ కుంట యందు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. మొత్తం 235 వాహనాలను స్వాధీనం చేశారు. వీటిలో 224 ద్విచక్రవాహనాలు ఉండగా, నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 27 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, రవాణా నియమాలు ఉల్లంఘించిన 11 ఆటోలను కూడా తాత్కాలికంగా స్వాధీనం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ. ప్రతీ వాహనదారుడు విధిగా వాహనానికి సంబందించిన దృవపత్రాలు కలిగి ఉండాలని, ప్రజలు గంజాయి, మాదకద్రవ్యాలు వంటి నిషేదిత పదార్థాలకు అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు, యువత దూరంగా ఉండాలని సూచించారు. రౌడీషీట్లు, సస్పెక్ట్ షీటర్స్ పై నిరంతరం నిఘా ఉంచడం జరిగింది అని ప్రజలకు శాంతి భద్రతలతో కూడిన సమాజాన్ని అందించడానికి పోలీసు శాఖ అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు వాహనాలలో ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చని సూచించారు. సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను గుర్తించి ఎక్కువ మొత్తములో ఏర్పాటుకు ప్రజలందరూ ముందుకు రావాలని తెలిపారు. రాత్రి సమయాలలో రోడ్లపై అనవసరంగా తిరగరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి, కామారెడ్డి రూరల్, భిక్నూర్, సదాశివనగర్ ఇన్స్పెక్టర్స్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# లాంఛనంగా మంత్రి సీతక్క చేతులమీదుగా చీరల పంపిణీ ..!











**మహిళలకు బొట్టు పెట్టి చీర అందించిన మంత్రి సీతక్క..**

**బిక్నూర్ మండలంలో పండుగ వాతావరణం లో ఘనంగా చీరల పంపిణీ కార్యక్రమం..**

**మొట్ట మొదటి సారిగా కామారెడ్డి జిల్లా నుండి చీరల పంపిణీకార్యక్రమానికి శ్రీకారం..**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలంలోని మార్కెట్ యార్డ్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళల అభ్యున్నతి నే లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "మహిళల ఉన్నతి %-% తెలంగాణ ప్రగతి" కార్యక్రమం లో భాగంగా ఈ పంపిణీ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, ఎంపి సురేష్ శత్కార్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, గ్రంథాలయ ఛైర్మెన్ చంద్రకాంత్ రెడ్డి, మార్కెటింగ్ ఛైర్మెన్ రాజు లతో కలసి మహిళలకు ప్రత్యేకంగా బొట్టు పెట్టి చీర, సారె లను అందజేశారు. పండుగ సందడి నిండిన వాతావరణం లో మహిళలు హర్షాతిరేకాలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక శ్రేయస్సు కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ప్రతి మహిళ ఆనందంగా పండుగలను జరుపుకునేందుకు ఇందిరమ్మ చీరల పంపిణీ వంటి కార్యక్రమాలు మరింత బలాన్ని ఇస్తాయని తెలిపారు. మహిళల సాధికారత పై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల సందర్భంగా మహిళలనుద్దేశించి మాట్లాడుతూ "ఇందిరా గాంధీ స్ఫూర్తితో ప్రతి మహిళా 'ఉక్కు మహిళ'గా ఎదగాలి" అని అన్నారు. మహిళల ధైర్యం, నాయకత్వం, పట్టుదల దేశాభివృద్ధికి కీలకమని, ఇందిరాగాంధీ చూపించిన ధైర్యసాహసాలు ఈ తరం మహిళలకు మార్గదర్శకమని ఆమె పేర్కొన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ%-%స్వయం సహాయక కార్యక్రమాలు మహిళలను మరింత శక్తివంతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సంకల్ప దిశగా సాగుతున్నదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరాగాంధీ జయంతిని పురష్కరించుకుని నిన్న నవంబర్ 19 న కోటి మందికి కోటి చీరలు మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నినాదంతో చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారని, వారిని ఇంకా బలోపేతం చేస్తూ ప్రభుత్వం అన్ని రకాలుగా అభివృద్ధి దిశగా ముందుకు వెళుతున్నదని తెలిపారు. బిక్నూరు మండల అభివృద్ధికి తనవంతుగా తోడ్పడతానని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని షెడ్యూల్ ఖరారు చేసి, ప్రతీ ఇంటికీ వెళ్లి బొట్టు పెట్టి చీర సారె అందించడం జరుగుతుందని, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నియోజక వర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, డిసెంబర్ 9 వరకూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 27న కొత్తగూడెం ఉర్దూగర్ లోజరిగే టి యు సి ఐ జిల్లా క్లాసులను జయప్రదం చేయండి

**- టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి**




**కొత్తగూడెం, నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 27న కొత్తగూడెంలోని ఉర్దూగర్ లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ) జిల్లా స్థాయి క్లాసులను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి కార్మికులను కోరారు.గురువారం మణుగూరు లోని స్థానిక టియుసిఐ కార్యాలయంలో జరిగిన టియుసిఐ మణుగూరు ఏరియా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ అభివృద్ధి కార్మికుల పాత్ర రెండు విడదీయలేనివని, కార్మికులు లేకుండా ఈ ప్రపంచం ఒక్క క్షణం కూడా మనుగడ సాధించలేదని, ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూ వారికి పనికి తగ్గ వేతనం,సమాజంలో గౌరవం ఇస్తున్నాయి. కానీ మనదేశంలో కార్మికుల శ్రమకు గుర్తింపు లేకపోగా అడుగడుగునా అవమానాలే అన్నారు. శ్రమకు తగ్గ ఫలితం అటుంచి,కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదన్నారు. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం ఈ దేశ సంపదను, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నది అన్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది అన్నారు.8 గంటల పని విధానాన్ని రద్దుచేసి, 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికుల చేత వెట్టిచాకిరి చేయించాలని ప్రయత్నం చేస్తుందన్నారు.ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తుందన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ వైఖరిని అవలంబిస్తుందన్నారు.దానిలో భాగంగానే జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చిందన్నారు.కార్మికుల శ్రేయస్సును పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మిక వర్గం పైనే ఉందన్నారు.అందులో భాగంగానే కార్మికులకు ఉన్న హక్కులు, చట్టాల గురించి, పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పట్ల కార్మిక వర్గానికి అవగాహన కల్పించడం కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతులను నిర్వహిస్తుందన్నారు.ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ సమావేశంలో టి యు సి ఐ మణుగూరు ఏరియా కార్యదర్శి బి. మల్సూర్, నాయకులు మిట్టపల్లి. రాజేందర్, బత్తుల. వెంకటేశ్వర్లు, వి. జానయ్య, ఎం. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 26 వరకు అయ్యప్ప స్వాములకు భిక్ష

**-సిద్దుల గుట్ట అయ్యప్ప మందిరంలో..**

**-అయ్యప్ప శ్రీనివాస్ లావణ్య ఆధ్వర్యంలో..**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం సిద్ధుల గుట్ట పైనున్న అయ్యప్ప స్వామి ఆలయంలో ఈనెల 16 నుండి వచ్చేనెల 26 వరకు ప్రతిరోజు అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం జరిగిందని, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో విచ్చేసి బిక్షను స్వీకరించాలని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణకర్త అయ్యప్ప శ్రీనివాస్ లావణ్య గురువారం కోరారు.

# మదన్ పల్లి లో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



**-పదిలక్షల రూపాయలతో..**

**-మంజూరు చేయించిన వినయ్ రెడ్డికి ధన్యవాదాలు..**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం మదనపల్లి గ్రామంలోని ఎస్సీ వాడ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి 10 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. దీంతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా సిసి రోడ్డు, డ్రైనేజీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎస్సీ వాడ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు వినయ్ రెడ్డికి తెలుపగా స్పందించి వెంటనే 10 లక్షలు మంజూరు చేయించడంతో పనులు ప్రారంభించామని మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, ఉప సర్పంచ్ రాస మహేష్, విడిసి సభ్యులు రాస పెంటయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు వినయ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తప్పించుకోలేరు మా చేతిలో -కట్టించుకుంటారు మీ చేతితో

**-డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ 20,000 జరిమానా..**

**-ఒకరికి మూడు రోజులు సాధారణ జైలు శిక్ష..**




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, రోజురోజుకు మద్యం సేవించి వాహనాలు నడిపే వారి సంఖ్య పెరిగిపోతుంది. భారీగా జరిమానాలు, జైలు శిక్షలు పెంచిన వాహనదారుల్లో మార్పు రావడం లేదు. బుధవారం ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహనాల తనిఖీ (డ్రంక్ అండ్ డ్రైవ్) లో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి పట్టుబడగా వారిని కౌన్సిలింగ్ చేసి కోర్టులో హాజరు పరచగా ఆర్మూర్ సెకండ్ క్లాస్ స్పెషల్ కోర్ట్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ 1. నిఖిల్ కు (10వేలు),2) చిన్నయ్య కు (10వేలు) మూడవ వ్యక్తి రాజుకు మూడు రోజులపాటు సాధారణ జైలు శిక్ష విధించారు. మద్యం సేవించి వాహనములు నడిపే వాహనదారులకు మోటార్ వెహికల్ నూతన చట్టం 2019 యాక్ట్ ప్రకారం భారీగా జరిమాణాలు పెంచిందని, దీనితోపాటు జైలు శిక్షలు కూడా పెంచినట్లు ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ గురువారం తెలిపారు.

# రైతు బంధు-సన్నాలకు బోనస్ ఇంకెప్పుడు ఇస్తారు

**-నెలరోజులైనా మొక్కజొన్న డబ్బులు ఖాతాల్లో జమ కావడం లేదు..**

**-రబీకి విత్తనాలు కొనేదెలా.. కూలి డబ్బులు ఎలా చెల్లించాలి..**

**-రైతులతో ఆటలాడొద్దు..**

**-బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ ఈ గంగాధర్..**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్నలను అమ్మిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ ఈగ గంగాధర్ డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. రైతులు ఆందోళన చేయడంతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారన్నారు. కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్నలను కొనుగోలు చేసి నెల రోజులు గడుస్తున్న రైతులకు డబ్బులు రైతుల ఖాతాల్లో ఇంతవరకు జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రబీ సీజన్ ప్రారంభమై రైతులు పొలంబాట పట్టారన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు ఫర్టిలైజర్, విత్తనాలు, కూలీల ఖర్చు కోసం డబ్బు అవసరం ఉంటుందని. మొక్కజొన్నలు విక్రయించిన డబ్బులు వస్తే రైతులకు ఆసరా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మొక్కజొన్న విక్రయించిన రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా రబీ సీజన్ ప్రారంభం అవుతున్న రైతుబంధు డబ్బులు ఖాతాలలో జమ కాలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు డబ్బులను ఖాతాలలో జమచేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. గత ఏడాది రబీలోనీ బోనస్ రూ. 500 ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఈసారైనా వర్షాకాల సీజన్ లోని సన్నధాన్యాల బోనస్ డబ్బులు క్వింటాలుకు రూ. 500 చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని లేనిపక్షంలో రైతులు ఆందోళన బాట పడతారని ఆయన హెచ్చరించారు.

# రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం...

**రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క..**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలో మొత్తం ?92.80 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు గురువారం మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. బిక్నూర్ మండలం మార్కెట్ యార్డ్‌లో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కాంప్లెక్స్ నిర్మాణ కార్యక్రమాలకు మంత్రి సీతక్క తోపాటు ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షట్కర్ ,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, వివిధ ప్రజా ప్రతినిధులతో కలసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ. మార్కెటింగ్ కమిటీ కాంప్లెక్స్‌లో 11 షాపులు, మీటింగ్ హాల్, టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని, రైతులు పండించే ప్రతీ పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ వారికి అండగా నిలుస్తుందని అన్నారు. వ్యవసాయం బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, అందుకే మార్కెట్ యార్డుల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

# 50 పడకల ఆసుపత్రికి వెంటనే ప్రారంభించాలని మంత్రి సీతక్క, ఎంపీ సురేష్ షట్కర్ కు వినతిపత్రం సమర్పించిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే 50 పడకల ఆసుపత్రిగా వెంటనే పనులను ప్రారంభించాలని కోరుతూ దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు పార్లమెంట్ సభ్యులు జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. దోమకొండ లోని 10 పడకల ఆసుపత్రి నుండి 30 పడకల వరకు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అభివృద్ధి పరచాడని. ప్రస్తుతం 50 పడకల ఆసుపత్రి సైతం షబ్బీర్ అలీ మంజూరు చేయించాడని. దీనికి సంబంధించిన ఫైనాన్స్ నిధులు మంజూరు అయినాయని. ప్రస్తుతం నా 30 పడకల ఆసుపత్రి పై భాగంలో నిర్మించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. వెంటనే 50 పడకల ఆసుపత్రికి సరిపడే సిబ్బందిని సైతం భర్తీ చేయాలని మంత్రి సీతక్కకు. షబ్బీర్ అలీకి వినతి పత్రాలు సమర్పించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి. పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు. శంకర్ రెడ్డి. నయీమ్. తదితరులున్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం యాచకులకు పేదవారికి రగ్గులు అందజేత

- టీ టైప్స్ అధినేత యడారి శివ రామకృష్ణ




**బూర్గంపహాడ్, నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక టీ టైప్స్ ( పెట్రోల్ బంక్ దగ్గర) అధినేత మరియు విలేకరి ఆయన యడారి శివరామకృష్ణ తన తండ్రి గారైన కీర్తిశేషులు ఎడారి సీతారాములు గారి జ్ఞాపకార్థంగా భద్రాచలం సారపాక మరియు బూర్గంపాడు గ్రామాలలో బస్టాండ్ నందు ఆలయాల వద్ద గల యాచకులు, పేదవారు ఎముకలు కొరికే చలితో ఇబ్బంది పడుతున్న దృశ్యాలను చూసి చలించిపోయి వారికి తన వంతు బాధ్యతగా సహాయం అందించాలని దృక్పధంతో తన సొంత ఖర్చులతో సుమారు 80 మందికి రగ్గులను అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యడారి శివరామకృష్ణ మాట్లాడుతూ యాచకులు, పేద వారు చలికాలం బయట బస్టాండ్ల వద్ద, ఆలయాల వద్ద ఎముకలు కొరికే చలిలో వణుకుతూ నిద్రిస్తున్న వారిని చూసి వారికి చలి తీవ్రత నుండి కొంత ఉపశమనం కలిగించడానికి నా వంతు సహాయంగా వారికి రగ్గులను అందించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు, ఇకపై ఇదేవిధంగా మా నాన్న జ్ఞాపకార్థం మై మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని, అదేవిధంగా మా నాన్నగారు స్వర్గస్తులైన రోజు డిసెంబర్ 13 వ తేదీన కావున ఆరోజున సారపాక గ్రామంలో టీ టైప్స్ (పెట్రోల్ బంక్ దగ్గర) టీ టైప్స్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేయాలని నిశ్చయించుకున్నారని ఆ కార్యక్రమాన్ని కూడా పెద్ద మనసుతో జయప్రదం చేయాలని కోరారు. ఈ రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు నడిపించిన మా మిత్రులు గార్లపాటి సుధాకర్, బనాత రాజా, మరియు గంటా సాయి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో యడారి సాయి విష్ణు, యడారి సాయి మనోజ్, యడారి అచ్చారావు, నరసమ్మ, యడారి దుర్గ, నందిని, తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టు చేసిన మావోయిస్టులను కోర్టులో హాజరపరచాలి

పోలీసులే ప్రాణాలు తీస్తే కోర్టులు ఎందుకు..

సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో సమావేశంలో గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ మధ్యకాలంలో జరుగుతున్న భూటకపు ఎన్కౌంటర్లను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరఫున ఖండిస్తున్నామని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపదను అడవులను అమెరికా బ్రిటన్ జర్మనీ జపాన్ దేశాలకు చెందిన పెట్టుబడిదారులతోపాటు అదానీ అంబానీలకు కట్టబెట్టేందుకు వారితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నక్సలైట్ల పేరుతో అమాయకులైన ఆదివాసీలను చంపుతూ మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారు అని అన్నారు. దొరికిన వారిని కోర్టులో హాజరు పరచకుండా చిత్రహింసల గురిచేసి ప్రాణాలు తీస్తే కోర్టులు ఎందుకని ప్రశ్నించారు. ఈ రాజ్య హింసను మానవ హక్కుల సంఘాలు ప్రజా సంఘాలు విద్యార్థులు మేధావులు ఖండించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్, మేతిరామ్ నాయక్ ,కొత్త నరసింహులు నాయకులు ,మోహన్ దశరథ్ పాల్గొన్నారు.

## గణపతి గురూజీ ఘన సత్కారం...!!!






**చండూరు మండలం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు చండూరు మండల కేంద్రంలో గెస్ట్ హౌస్ లో జ్యోతిష్యులు గణపతి గురూజీ ని చండూర్లో ఘనంగా సత్కరించి, స్వాగతం పలికారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మేడారం సమ్మక-సారక్క తల్లి జ్యోతిష్యాలయం భార్యాభర్తల, వ్యాపారం, కుటుంబ, వివాహ, సంతానం మరియు ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చెప్పబడును సెల్ఫోన్ ద్వారా మీకు జ్యోతిష్యం చెప్పబడును అని ఆయన అన్నారు... ఈ కార్యక్రమంలో : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు (ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు)కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కురుపాటి శ్రీను... తదితరులు పాల్గొన్నారు..

## కారు దొంగకు దేహ శుద్ధి చేసి, పోలీసులకు అప్పగించిన స్థానికులు....



**ఆలేరు నవంబర్ 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో పట్టపగలే కారు చోరీకి ఎత్నించుట ఓ దొంగను స్థానికులు పట్టుకుని దేహ శుద్ధి చేసి, పోలీసులకు అప్పగించారు. పట్టణానికి చెందిన సిద్ధి మల్లయ్య తన కారును ఖాళీ స్థలంలో పార్కు చేసి వెళ్లడాన్ని గమనించిన ఓ వ్యక్తి దానిని దొంగలించడానికి ప్రయత్నించారు. ఈ విషయాన్ని పసిగట్టిన స్థానికులు వెంటనే అప్రమత్తమై, దొంగను పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా సిఐ యాలాద్రి మాట్లాడుతూ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.....

## బాల్యవివాహాలు చట్టవిరుద్ధం అమ్మాయిల విద్యాభద్రత పై అవగాహన

అంగన్వాడీ టీచర్స్ మహేశ్వరీ/లక్ష్మి, లు

విలేజ్ సెక్రెటరీ శేఖర్




**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** బేటీ బచావో %-% బేటీ పడావో' కార్యక్రమం మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ఉపసర్పంచ్ వేణు నాయక్ షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం మెలగూడ తండా గ్రామంలోని మహిళా, శిశు సంక్షేమస్కూల్ లో ఆధ్వర్యంలో 'బేటీ బచావో %-% బేటీ పడావో,' కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్న కిశోర బాలికలకు అమ్మాయిల విద్యాభద్రత, హక్కులు, అభివృద్ధి, బాల్యవివాహాల నివారణపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు జరగకుండా ఉండటం ప్రతి పౌరుడి బాధ్యతని, ఒకవేళ బాల్యవివాహం గురించి తెలిసినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు సంప్రదించాలని విద్యార్థులకు వివరించారు. అవగాహన కార్యక్రమంలో "బాల్యవివాహాలు నిషేధించండి %-% బాల్యాన్ని రక్షించండి" నినాదంతో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అదనంగా సేవ్ గర్ల్ %-% సేవ్ నేషన్ అనే శీర్షికతో డ్రాయింగ్, వ్యాసరచన, మాట్లాడటం, పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, శిశు విక్రయాలపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు.... కార్యక్రమంలో విద్యార్థినిలు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు మాజీ వార్డ్ మెబార్స్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

## కారు ప్రమాదంలో మహిళ మృతి....



**యాదగిరిగుట్ట నవంబర్ 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామ స్టేజి సమీపంలో గురువారం ఉదయం 9:30 గంటలకు కారు ఢీకొట్టడంతో మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన వంగపల్లి ఉప్పలమ్మ అక్కడికక్కడే మరణించారు. ఉప్పలమ్మ తన కూతురు నివాసం పైన పెద్ద కందుకూర్ కు వచ్చి ఇరిగి ప్రయాణంలో ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సంఘటన విషయం తెలుసుకున్న యాదగిరిగుట్ట పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం హాస్పిటల్ కు తరలించారు. సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు....

## నేడు పోలి స్వర్గం నోము ప్రాశస్త్యం , పోలి పాడ్యమి, పోలిస్వర్గం కధ..!

కవి,లెక్చరర్ వైద్య.శేషారావు ..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** స్త్రీలు కార్తీక మాసంలో అత్యం త భక్తి శ్రద్ధలతో జరుపుకునే నోము పోలి స్వర్గం నోము. ప్రాచీనకాలం నుంచి కార్తీక మాసంలో స్త్రీలు అందరిని ప్రభావితం చేసే నోములలో పోలిస్వర్గం నోము ఒకటి. ఆశ్వయుజ అమావాస్య మొదలుకొని కార్తీక అమా వాస్య వరకూ ప్రాతః కాలమే లేచి , నదీ స్నానం చేసి , దీప ములను వెలిగించలేనివారు, ఈ పోలిస్వర్గంనాడుతెల్లవారు ఝామునే లేచి నదిలో స్నాన మాచరించి అరటిదొప్పలో దీపములు వెలిగించి నీటిలో వదిలిపెట్టిన యెడల కార్తీక మాసం అంతా తెల్లవార్ఝాము న నదీస్నానమాచరించిన ఫలి తము, దీపములు వెలి గించిన ఫలితములు కలుగును.పోలి దీపాలను అమావాస్య రోజున కాకుండా, మర్నాడు వచ్చే పాడ్యమి పోలిపాడ్యమిరోజున వెలిగించుకోవాలి.స్త్రీలందరూ ఈ రోజున కలసికట్టుగా చెరు వులలోగాని, నదులలోగాని నదీస్నానం చేసి, నదిఒడ్డునే దీపములను వెలిగించి, నోము నుఆచరించి,బ్రాహ్మణోత్తమునలకు స్వయంపాకములు, దీప దానములు ఇచ్చి ఆశీర్వాద ములుపొందుతారు.కార్తికమాసం దీపాలను వెలిగిస్తే బొంది తో స్వర్గానికి చేరుకుంటామా లేదా అన్నది తరువాత మాట. ఆచారాన్నిపాటించాలన్నమనసు ఉన్నప్పుడు, మార్గం దానం తటఅదేకనిపిస్తుందనిచెప్పడం ఈకథలోనిఆంతర్యం.పోలమ్మ భక్తికి మెచ్చిన పరమశివుడు ఆమెను పుష్పక విమానంపై స్వర్గమునకు తీసుకువెళ్ళే వృత్తాంతమే పోలిస్వర్గం నోము కధపోలి స్వర్గం నోము క ఓ మారుమూల గ్రామానికి చెందిన రజక స్త్రీకి ఐదుగురు కోడళు ఉండేవాళ్లు. ఆ అయి దుగు కోడళ్లలో చివరిది చిన్న ది అయిన కోడలే పోలమ్మ. చిన్నప్పటి నుంచి కూడా పోలమ్మకు ద్కెవభక్తి ఎక్కువ. పూవులు కోయడం పూజ లు చేయడంతోనే ఆమెకి కాలం గడిచిపోయేది. పెళ్లి జరిగేంత వరకూ ద్కెవంతో ఆమె ఏర్ప రచుకున్న అనుబంధానికి ఎలాంటి ఆటంకం కలగలేదు. కానీ పెళ్లి అయిన తరువాత ఆమె ఆనందానికి గండి పడింది. పూవులు కోయడానికి పూజలు చేయడానికి అస లు గుడికి వెళ్లడానికి కూడా వీలు లేకుండా పోయింది. అందుకు కారణంఆమెఅత్త.సాధారణంగా ఇంటి కోడలకి ద్కెవభక్తి ఎక్కువగా వుంటే ఎవర్కెనా మెచ్చుకుంటారు. కానీ పోలి విషయంలోఅదితారుమార్కెంది. పోలి అత్తకు తాను మహా భక్తురాలిననే గర్వం ఎక్కువ. కొంతమంది అమ్మలక్కలు కూడా ఆమె వెనకచేరి భజన చేయడం వలన ఆమెలో మరింత అహంకారం పెరిగింది. పోలి కారణంగా తన పేరు కాస్తా పోతుందని భావించి ఆమెను మాత్రం ఇంటి పట్టున వుంచి, మిగతా కోడళ్ళను తీసుకుని గుడికి వెళ్లి వచ్చేది. ఈ నేపథ్యంలో ఒక కార్తీక అమావాస్య రోజున పోలికి ఇంటి పనులు పురమాయించి, ఆమెకి పూజా సామాగ్రి అందు బాటులో లేకుండా చేసి మిగ తా కోడళ్లతో అత్త నదీ స్నానా నికి వెళ్లింది. పోలి ఏ మాత్రం బాధపడకుండా, బావి దగ్గరే స్నానం చేసి పత్తి చెట్టు నుంచి పత్తి తీసి వత్తిని చేసింది. చల్ల కవ్వానికి వున్న వెన్నను తీసి దానితో దీపాన్ని వెలిగించి ద్కెవానికి నమస్కరించింది. పోలి భక్తికి మెచ్చిన ద్కెవం ఆమె కోసం పుష్పక విమానం పంపింది. ఊరు జనం చూస్తుం డగానే పోలి ఆవిమానంఎక్కిం ది. విమానం కొంచెం పైకి లేవ గానే అక్కడికి వచ్చిన అత్త, తాను కాకుండా తన కోడలు స్వర్గానికి వెళ్లడానికి వీల్లే దం టూ పోలిని కిందకి లాగడానికి ఆమె కాళ్లు పట్టుకుంది.ఆ వెంటనే మిగతా కోడళ్లు ఒకరి తరువాత ఒకరుగా ఒకరి కాళ్లు ఒకరు పట్టుకుని విమానం నుంచి కిందకి వేలాడసాగారు. అది చూసిన దేవతలు పోలితో వారికి పోలిక లేదంటూ విమా నం నుంచి కిందకి పడదోశారు. పోలి మాత్రం బొందితో స్వర్గా నికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ప్రతి ఏడాది ఆశ్వయు జ అమావాస్య మొదలు కార్తీక అమావాస్య వరకూ ప్రతి నిత్యం బ్రహ్మీ ముహూర్తంలో నిద్రలేచి నదీ స్నానం చేసి దీపం వెలిగించి పోలి కథ చెప్పుకుని అక్షింతలు తలపై వేసుకోవడం ఆనవాయతీగా వస్తోంది. ఈ విధంగా నెల రోజుల పాటు నదీ స్నానం నోము పూర్తయ్యాక కార్తీక అమావాస్య రోజున బ్రాహ్మ ణుడికి దీపదానం ఇవ్వాల్సి ఉంటుంది.

## డిసెంబర్ 1న ముదిరాజుల భారీ నిరసన



బిజాతీయ రహదారుల దిగ్బంధం

బిబీసీ ఏ గ్రూప్ లో చేర్చకుంటే ఆందోళన ఉధృతం

**కామారెడ్డి : జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** డిసెంబర్ 1న కామారెడ్డి జిల్లాలోని రెండు జాతీయ రహదారులను ముదిరాజులు దిగ్బంధం చేస్తున్నారని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు భూపాల్ విజయానంద్, ప్రధాన కార్యదర్శి బొక్కల వేణు, కోశాధికారి లీగల్ అడ్వైజర్ ఎం రవీందర్, ఉపాధ్యక్షులు గోపాల్ తెలిపారు. కామారెడ్డి లో వారు విలేకరులతో మాట్లాడారు. ముదిరాజు లను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డీ గ్రూప్ నుండి ఏ గ్రూపులో చేర్చుతామని ఎన్నికల హామీ ఇచ్చిందని ఇప్పటివరకు రెండేళ్లు గడుస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీసీ ఏ గ్రూపులో చేర్చాలని కోరుతూ డిసెంబర్ ఒకటిన కామారెడ్డి జిల్లాలోని రెండు జాతీయ రహదారులను దిగ్బంధం చేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు పేర్కొన్నారు. ముదిరాజులను బీసీ ఏ గ్రూపులో చేర్చకుంటే రిజర్వేషన్లు కల్పించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లాలో రెండు జాతీయ రహదారులను డిసెంబర్ ఒకటిన ముట్టడించి చేసి రవాణా వ్యవస్థను దేశవ్యాప్తంగా రవాణా వ్యవస్థ స్తంభిస్తామని తెలిపారు.50 లక్షల మంది ముదిరాజులు జాతీయ రహదారులపై నిలిచి నిరసన తెలుపుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీఏ గ్రూపులో చేర్చే హామీ అమలు చేయకుంటే దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా రవాణా రాకపోకలను స్తంభింప చేస్తామని ముదిరాజులు నిరసన వ్యక్తం చేస్తారని వారు తెలిపారు. ముదిరాజు లను బీసీఏ గ్రూపులో చేర్చుకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని వివిధ రూపాల్లో ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తామని కామారెడ్డి జిల్లా రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు విజయానంద్ వేణు రవీందర్ గోపాల్ తెలిపారు.

## కేటీఆర్ పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి....

ప్రభుత్వానికి సూచించిన జనగామ ఎమ్మెల్యే పల్లా....



**జనగామ నవంబర్ 20. (అఖండభూమి న్యూస్):** ఎలాంటి అవినీతి చెరగని ఫార్ములా ఈ కార్ రేస్ లో ఎసిబికి అనుమతులు ఇస్తూ గవర్నర్ అనుమతి తెలపడంతో కాంగ్రెస్, బిజెపిలు బిఆర్ఎస్ పార్టీపై సమిష్టిగా కుట్రలు చేస్తున్నాయనిది సభ్య సమాజానికి అర్థం అవుతుందని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్ల రాజేశ్వర్రెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన అఖండభూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని కట్టడి చేయడానికి, కెటిఆర్ ను ఎదుర్కోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిజెపితో కలిసి పనిచేస్తుందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలలో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు, ఎన్నికలు వచ్చినప్పుడు ఇలాంటి కేసుల అంశాన్ని తెరపైకి తెచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. రెండుసార్లు ఫార్ములా ఈ రేస్ పై విచారణ పేరుతో కొండను తవ్వి ఎలుకను పట్టుకోలేకపోయారని ఆరోపించారు. ప్రస్తుతం మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు కక్షపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ తెరలేపిందని మండిపడ్డారు. ఆ కుట్రలో భాగంగానే విచారణ పేరిట కేటీఆర్ ను ఇబ్బంది పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్ములా ఈ కార్ రేస్ తో హైదరాబాదు బ్రాండ్ ఇమేజ్ ను పెంచి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేశారని కొనియాడారు. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకులను కట్టడి చేయగలం అనుకుంటే ప్రభుత్వం పప్పులో కాలేసినట్లేనని అన్నారు. ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేంతవరకు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల మధ్యలోకి తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. కేటీఆర్ కు బిఆర్ఎస్ పార్టీ పూర్తి అండ ఉంటుందని హామీ ఇచ్చారు. న్యాయస్థానాలపై మాకు పూర్తి నమ్మకం ఉందని, ప్రభుత్వం చేసే కుట్టాలను న్యాయస్థానాలనే న్యాయంగా ఎదుర్కొంటామని తెలిపారు....

## కాప్రా తహసీల్దార్ ధ్రువ పత్రాల జారిలో నిర్లక్ష్యం...!!!

తాసిల్దార్ కార్యాలయానికి అధికారులు సమయానికి

రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం

ధ్రువపత్రాల కోసం ప్రజలు తలుపులు తట్టే రోజులు

కాప్రా తహసిల్దార్ కార్యాలయంలో రోజు రోజుకి

పెరిగిపోతున్న పెండింగ్ దరఖాస్తులు నిర్లక్ష్యంలో తాసిల్దార్



**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం శ్రీ వెద్ద పేరు తెచ్చేవిధంగా పాటుపడితే సహించేదిలేదు అంటున్న కాంగ్రెస్ నాయకులు పత్తి కుమార్ కాప్రా మండల తహసీల్దార్ కార్యాలయంలో ధ్రువపత్రాల జారీ నెమ్మదించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కులం, ఆదాయం, నివాసం, భూ పట్టాలు, నిజమైనవారు వంటి అత్యవసర ధ్రువపత్రాల కోసం ప్రతిరోజూ కార్యాలయానికి వస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజల్లో అగ్రహం చెలరేగుతోందని, ధ్రువపత్రాల కోసం వచ్చిన వారిని ఇంకా సమయం ఉంది రేపు రండి అంటూ తిరిగి పంపేస్తుండడంతో నెలల తరబడి ప్రజలు కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని, కార్యాలయానికి అధికారులు సమయానికి రాకపోవడంపై ఆదాలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై స్పందించిన మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు,కాప్రా డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ పత్తి కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు, ప్రజలను అవమానించే రీతిలో ప్రవర్తిస్తున్నారు. పని తీరు మార్చుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాను. అని హెచ్చరించారు. డిప్యుటేషన్పై ఉన్న డిప్యుటీ తహసీల్దార్ ధ్రువపత్రాల జారీ విషయంలో ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ, ఇన్స్పెక్టర్ సాధారణ ప్రజల సమస్యలు వినకుండా స్పవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజల ప్రధాన సమస్యలు ధ్రువపత్రాల జారీకి అనవసరంగా కార్యాలయానికి అదికారులు సమయానికి రాకపోవడం, సమస్యలు చెప్పుకున్నా పట్టించుకోని ధోరణి, తర్వాత రండి అంటూ తిరస్కరించడం, గ్రామ ప్రజా కార్యదర్శుల సహకారం లేకపోవడం, భూ సంబంధిత పనుల్లో అవినీతి ఆరోపణలు, ప్రస్తుత అధికారుల పనితీరుపై విచారణ జరిపి చర్యలు తీసుకుని, బాధ్యతగల అధికారులను నియమించాలి అని పత్తి కుమార్ డిమాండ్ చేశారు. త్వరలో జిల్లా కలెక్టరు ఫిర్యాదు చేస్తానని ఆయన స్పష్టం చేశారు..

## పుల్లెంలలో విద్యుత్ సమస్యలపై స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే...!!



**చండూరు మండలం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** పుల్లెంల గ్రామంలో ఇండ్ల మధ్యన నుంచి వెళ్లిన (ఏజీయల్) వ్యవసాయ బావులకు వెళ్లే విద్యుత్ లైన్ ఇండ్ల మధ్యన ఉన్న (టౌన్) ఇండ్లకు వచ్చే విద్యుత్ లైన్ ఒకే స్తంభాలపై ఉండటం వలన గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ళుగా విద్యుత్ లైన్ సమస్యను ఎదుర్కొంటున్నారని పుల్లెంల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్ ఎమ్మెల్యే గా?? శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడటం జరిగింది వారు ఈరోజు పుల్లెంల గ్రామాన్ని సందర్శించి విద్యుత్ ఏఈ సమస్యను గుర్తించి పాలకూరి సత్తయ్య (మాజీ సర్పంచ్) ఇంటి దగ్గర నుండి బోయపల్లి కేదారి ఇంటి దగ్గర నుండి చెరుకు వీరయ్య,చెరుకు నాగరాజు ఇంటి దగ్గర నుండి గొల్లగూడెం రోడ్డు వరకు ఉన్నా (ఏజీయల్)విద్యుత్ లైన్ ఇండ్ల మధ్యన నుంచి తొలగించి కొత్తగా ఊరి బయట రైతు వేదిక దగ్గర నుంచి నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడానికి ఎస్టిమేషన్ వేసిన చండూర్ విద్యుత్ ఏఈ సాయి గణేష్,పుల్లెంల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్ గారు,పుల్లెంల లైన్ మెన్ దోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు...

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా కురుమ యోజన చైతన్య సమితి....



**చేర్యాల నవంబర్ 20. (అఖండభూమి న్యూస్):** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో గ్యాస్ సిలిండర్ పెల్లి గాయాలతో సికింద్రాబాద్లోని గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శెట్టి భాస్కర్, హరిణి, అయ్యాలం, కావ్య లను కురుమ యోజన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గుండె వెంకటేష్ కురుమ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవైసీఎస్ గౌరవ అధ్యక్షులు గురికే నరసింహ కురుమ, ఉపాధ్యక్షులు కొత్తూరి చంద్రమౌళి కురుమ, ప్రధాన కార్యదర్శి గౌడ రాజు కురుమ, కార్యనిర్వహక అధ్యక్షులు కానుగంటి వెంకటేష్ కురుమ, ప్రచార కార్యదర్శి కేమెడి సత్యనారాయణ కురుమ, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ముత్త యాదగిరి కురుమ, నాయకులు కట్ట ప్రవీణ్ కురుమ, దెందే బిక్షపతి కుర్మా, మందుల సత్యం కురుమ, కామిడీ ఉపేందర్ కురుమ, తదితరులు పాల్గొన్నారు....

## యాదగిరి కార్తిక దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్...





**ఆలేరు నవంబర్ 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో గల కాటమయ్య బస్తికి చెందిన సీనియర్ నాయకులు దేవి యాదగిరి ఆకస్మిక మరణ వార్త విన్నప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం నాడు హుటాహుటిన యాదగిరి నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేవంపై పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆరే ప్రశాంత్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నీలం వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, సీనియర్ నాయకులు ఎంఎస్ విజయకుమార్, నాయకులు కాశీమల్ల అదృష్టరావు, కాసుల భాస్కర్, జూకంటి సంపత్, కలకుంట్ల లోకేష్, అంగడి ఆంజనేయులు, జెట్ట సిద్దులు, ఆలేటి పాండు, గడ్డమీది సాయినాథ్, మొరిగాడి రాము, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి గ్రామీణ కుటుంబ సర్వే....



**ఆలేరు నవంబర్ 20. (అఖండభూమి న్యూస్):** సిపిఎం జిల్లా కమిటీ పిలుపుమేరకు గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కందిగడ్డ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ గ్రామంలో అనేక రకాలుగా ఉన్న మౌలిక సమస్యలను పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. పాలకులు మారుతున్న ప్రజల బ్రతుకులలో మార్పు రాకపోవడం బాధాకరమని చెప్పారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి మొత్తం కుంటుపడిందని అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతిని లేకపోవడంతో గ్రామాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలకు కావాల్సింది గ్రామంలో మౌలిక వసతులు కల్పన అని గ్రామంలో పూర్తిస్థాయిలో అంతర్గత మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందించడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. గ్రామంలో అనేకమంది పేదలు తమ సొంత ఇంటి కల నెరవేరక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత నివాసం కల్పించుకునేందుకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు తమకు కల్పించడం లేదని, చేసిన పనులకు వేతనాలు చెల్లించడంలో తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయం చేయడానికి నీటి వసతులు లేకపోవడంతో అంతో ఇంతో కడుపు నింపుతున్న ఉపాధి పనులు కూడా లేకపోవడం వల్ల పేదలు విద్య, వైద్యం కోసం అప్పుల పాలు కావలసిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటి సర్వే సందర్భంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పౌల్, సిఐటియు జిల్లా నాయకులకు మొరిగాడి రమేష్, శాఖ కార్యదర్శి గుగులోతు రమేష్, నాయకులు శ్రీను, చింటూ, తదితరులు పాల్గొన్నారు....

# శ్రీశైల దేవస్థానం పరిధిలో పద్మావతి ఏజెన్సీ లో పనిచేస్తున్న కార్మికులకు యదా స్థితిలో షిఫ్ట్ బస్సులు ఏర్పాటు టి యు సి ఐ





**శ్రీశైలం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం లో పనిచేస్తున్న. పద్మావతి ఏజెన్సీ కార్మికులకుబస్సులను ప్రారంభించాలి శ్రీశైలం నియోజకవర్గం కార్యాలయంలో టి యు సి ఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆశీర్వాదం మాట్లాడుతూ శ్రీశైల దేవస్థానం లో సుండి పెంట నుండి దాదాపు 300కు, పైగా కార్మికులు పద్మావతి ఏజెన్సీ లో కార్మికులు గా సున్నిపెంట నుండి పని కోసంవెళుతుంటారు. శ్రీశైల దేవస్థానములో అనేక రంగాల లో రెండు షిఫ్ట లుగా కార్మికులు వెళుతూ ఉంటారు శ్రీశైల దేవస్థానం గత ఏజెన్సీ కార్మికుల అవసరాల నిమిత్తం షిఫ్ట్ బస్సులు తిప్పడం జరిగింది అయితే ఉన్న ఫలంగా పద్మావతి ఏజెన్సీ వచ్చిన తర్వాత ఈ షిఫ్ట్ బస్సులు నిలిపి వేసింది ఈ సందర్భంగా కార్మికులు డైలీ 60 రూపాయలు చార్జి వెచ్చించి పనులకువచ్చి పోవాల్సి ఉంటు ది సకాలంలో బస్సులు ప్రైవేటు జీపులు వీరికిఅందకపోవడం వలన పద్మావతి ఏజెన్సీ మేనేజర్లు సూపర్వైజర్లు లేటుగా పనికొస్తున్నారని గత పది సంవత్సరాల నుంచి పని చేసిన కార్మికులను తొలగిస్తామని భయబ్రాంతులకు గురి చేసేలా మాట్లాడుతున్నారని కార్మికులు వాపోతున్నారు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని శ్రీశైల దేవస్థానం కార్మికు లను ఇబ్బందులకు గురి చేయకుండా పద్మావతి ఏజెన్సీ ని ఒప్పించి బస్సు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కార్మికులు వాపోతున్నారు దయచేసి సున్నిపెంట నుండిశ్రీశైలం పద్మావతి ఏజెన్సీ లో పని కొరకువచ్చే కార్మికులందరికీ గత ఏజెన్సీలో లాగానే ఈ ఏజెన్సీ బస్సులు ప్రారంభించాలని. టి యు సి ఐ కోరడమైనది ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు వై శీను పి మల్లికార్జున వెంకటేశం. నాగూర్ వలి మహేష్ రెడ్డిగోపాల్ నాయ. మల్లేష్ భ్రమరాంబ పార్వతీ కామేశ్వరి మణికంఠ తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు





### సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహణ..

### ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ శ్రీనివాసరావు.

**చిలకలూరిపేట నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** పట్టణానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు,ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు మరియు ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అయిన అడపా అశోక్ కుమార్ జన్మదిన వేడుకలను నేడు పట్టణంలో ఘనంగా, సేవా కార్యక్రమాలతో నిర్వహించబడ్డాయి. ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యుల ఆధ్వర్యంలో అశోక్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ..**

జన్మదిన సేవా కార్యక్రమాలలో భాగంగా,ముందుగా చిలకలూరిపేట పట్టణ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ జరిగింది. అడపా అశోక్ కుమార్, ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి ఆసుపత్రిలోని నాలుగు వార్డుల్లోని రోగులకు ఆపిల్ పండ్లు, అరటిపండ్లు, మరియు బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి రోగులు, సిబ్బంది భాగస్వామ్యంతో సేవా కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి హాస్పిటల్ సూపరింటెండెంట్ ముఖ్య అతిథిగా హాజరై,అశోక్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

100 మందికి అన్నదాన కార్యక్రమం

అనంతరం, చిలకలూరిపేట పట్టణంలోని నరసరావుపేట సెంటర్లో గల అన్నా క్యాంటీన్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అడపా అశోక్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ అన్నదానంలో సుమారు 100 మందికి భోజనాలు అందించారు.పేద ప్రజలకు, నిరుపేదలకు ఆకలి తీర్చే ఈ మహత్కార్యాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు సమన్వయంతో నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాలన్నీ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యుల ఆధ్వర్యంలో జరిగాయని నిర్వాహకులు తెలిపారు.పాత్రికేయ వృత్తిలో ఉంటూనే సమాజ సేవకు పెద్ద పీట వేస్తున్న అడపా అశోక్ కుమార్ కు పట్టణ ప్రముఖులు,ప్రెస్ క్లబ్ సభ్యులు,ఏపీయూడబ్ల్యూజే నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదిహేనేళ్ల సేవ, నేడు నిర్లక్ష్యం గిరిజన ప్రాంతాల్లో కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల దుస్థితిపై ఏ.ఐ.ఎస్.ఎఫ్. ఆగ్రహం

### ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ఖండించిన రంపచోడవరం ఏ.ఐ.ఎస్.ఎఫ్



**రంపచోడవరం నియోజకవర్గం, నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతాల్లో విద్యకు ప్రాణం పెట్టి పదిహేనేళ్లుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ గురుకుల ఉపాధ్యాయులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వంపై అఖిల భారత విద్యార్థి సమాఖ్య (%ూూాఖీ%) రంపచోడవరం డివిజన్ కార్యదర్శి కె.శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రంపచోడవరం గురుకుల పాఠశాల వద్ద విలేకరులతో మాట్లాడుతూ "పదిహేనేళ్ల సేవ చేసిన ఉపాధ్యాయులను ప్రభుత్వం ఉద్యోగ భద్రత లేకుండా చీకటిలోకి తోసేసింది. ఇది తీవ్ర అన్యాయం" అని మండిపడ్డారు.

**రాష్ట్రంలో 1118 మంది అల్లూరిలోనే 400 మంది ఉపాధ్యాయుల జీవితం అస్తవ్యస్తం**

ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో 1118 మంది కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో చింతూరు, రంపచోడవరం, పాడేరు, అరకు కేంద్రాల్లో సుమారు 400 మంది ఉపాధ్యాయులు ఎన్నేళ్లుగా గిరిజన విద్యార్థులకు బోధిస్తున్నారన్నారు. అయినా ప్రభుత్వం వారి ఉద్యోగ భద్రతపై స్పష్టత ఇవ్వకపోవడం మెగా డీఎస్సీ పేరుతో కొత్త నియామకాలు చేస్తూ ప్రస్తుత ఉపాధ్యాయుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం రెండు నెలలుగా జీతాలు విడుదల చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన ఎద్దేవా చేశారు. "ఈ కుటుంబాలు ఎలా బ్రతకాలి?" %-% ఎమోషనల్ ప్రశ్న" "ఉపాధ్యాయులు కుటుంబాల్ని పోషించాలి. కానీ జీతం కూడా ఇవ్వకపోతే వీరు ఎలా జీవించాలి? కనీస ఆశ్వాసన ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందా?" అని శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. గిరిజన గురుకులాల్లో ఆరోగ్య సదుపాయాలు శూన్యం గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహాల్లో ఏఎన్ఎమ్ నియామకాలు ఖాళీగా ఉండడం చిన్న అనారోగ్యానికి కూడా పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడటం వైద్య సదుపాయాలు పూర్తిగా నిర్వీర్యం కావడం ఇవన్నీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని పేర్కొన్నారు. 29 మంది విద్యార్థులు ఆస్పత్రిపాలు అయినా స్పందించని ప్రభుత్వం ఇటీవల వసతి గృహాల్లో విద్యార్థులు తీసుకున్న ఆహారం విషపూరితం కావడంతో 29 మంది విద్యార్థులు ఆసుపత్రిపాలు అయినా, ప్రభుత్వం చేసిన పర్యవేక్షణలో కనీస బాధ్యత కూడా కనిపించలేదని శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. "గిరిజన విద్యార్థులపై ప్రభుత్వం సవతి తల్లిలా వ్యవహరిస్తోంది" అని ఆయన ఆరోపించారు. మౌలిక వసతులు%-%మెనూ అమలులో పూర్తిగా వైఫల్యం గిరిజన సంక్షేమ శాఖ అధికారులు మెనూ అమలు, మౌలిక వసతుల కల్పనలో పూర్తిగా విఫలమయ్యారని పేర్కొంటూ "ఇలాంటి నిర్లక్ష్యానికి త్వరలో పెద్ద స్థాయిలో ఉద్యమాలు తప్పవు. ప్రజలతో కలిసి పోరాటం చేస్తాం" అని హెచ్చరించారు.

# చింతపల్లి డిగ్రీ కళాశాలలో ప్రధమ సంవత్సరం ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్స్

### ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి



**కొయ్యూరు (చింతపల్లి) అల్లూరి జిల్లా నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 -26 ప్రథమ సంవత్సరానికి ప్రవేశాల కొరకు స్పాట్ అడ్మిషన్స్ స్వీకరించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి తెలిపారు. గురువారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో డాక్టర్ విజయభారతి మాట్లాడుతూ కళాశాలలో జాయిన్ అయ్యే విద్యార్థులు ఈనెల 22 లోపు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని కళాశాలకు హాజరుకావాలని కోరారు. ప్రస్తుతం కళాశాలలో బీకాం, బీఎస్సీ జువాలజీ కెమిస్ట్రీ కంప్యూటర్ సైన్స్ గ్రూపుల్లో మాత్రమే సీట్లు ఖాళీగా ఉన్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ విజయభారతి తెలిపారు ఇతర వివరాలకు 9493801827, 8500406280 నంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

# మాజీ ఎంపీపీ గోపిదేశీ వెంకటేశ్వర్లు భౌతికకాయానికీ నివాళులు అర్పించిన ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ గోపిదేశీ వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని సందర్శించి వారికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ,మండల టీడీపీ నాయకులు.

# గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం అందించిన సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ....




**ఆలేరు నవంబర్ 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం నాడు గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారాన్ని అందించారు. ఈ సందర్భంగా సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు బొట్ల సంపత్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కంతుల శంకర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందించడం ద్వారా గర్భంలోని శిశువు ఆరోగ్యంతో ఉంటారని అన్నారు. గర్భిణీ స్త్రీలను ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ సభ్యులు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు....

# మాజీ కౌన్సిలర్ ఇట్టేడి నర్సారెడ్డి మృతి

### -హై బీపీ తో మెదడు నరాలు చిట్లి యశోదలో చికిత్స పొందుతూ మృతి..

### -నలుగురికి ఉపయోగపడేలా అవయవాల దానం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం పెర్కిట్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ ఇట్టేడి నర్సారెడ్డి హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. మంగళవారం రోజు హైబీపీతో మెదడు నరాలు చిట్లిపోయి మెదడులో రక్తం గడ్డకట్టడంతో ఆర్మూర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్లోని యశోద హాస్పిటల్ లో చేరారు. నర్సారెడ్డి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు బంధువులకు సూచించారు. మంగళవారం నుండి వెంటిలేటర్ పై శ్వాస తీసుకున్న నర్సారెడ్డి మృత్యుతో పోరాడి గురువారం మృతి చెందడంతో పెర్కిట్ గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నర్సారెడ్డి మృతి అనంతరం భర్త అవయవాలు నలుగురికి ఉపయోగపడాలని సతీమణి నిర్ణయం తీసుకోవడం తో ప్రజలు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నర్సారెడ్డి అంత్యక్రియలు శుక్రవారం పెర్కిట్ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన ఎరుకల ఫౌండేషన్ చైర్మన్....



**తుర్కపల్లి నవంబర్ 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన ద్యానబోయిన నర్సమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఎరుకల కుమారస్వామి ఫౌండేషన్ చైర్మన్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ తన పితృమూర్తి ఎరుకల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకార్థం తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేవరప్పల బాలయ్య, ధ్యానబోయిన బొందయ్య, కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు గాజే మల్లేష్, దత్తాయపల్లి, వేల్పుపల్లి గ్రామాల మాజీ ఉపసర్పంచులు ధ్యానబోయిన మల్లేష్, అచ్చయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు ధ్యానబోయిన పోచయ్య, గొప్ప కొండల్ రెడ్డి, ద్యానబోయిన ప్రవీణ్, నరేష్, మృతురాలి కుటుంబ సభ్యులు సత్తయ్య, గ్రామ ప్రముఖులు గువ్వ సత్తయ్య, ధ్యానబోయిన నరసయ్య, కిష్టయ్య, ఆంజనేయులు, వెంకటేష్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు....

# అన్ని కుదిరితే నవంబర్ 26న పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ కు అవకాశం....



**ఆలేరు నవంబర్ 20. (అఖండభూమి న్యూస్):** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఆయా శాఖలు, విభాగాల పరంగాను సన్నాహాలు ఒక్కసారిగా పొందుకున్నాయి. ఈనెల 26న గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ను విడుదచేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని జోరుగా ప్రచారం సాగుతోంది. గ్రామపంచాయతీలలో 50 శాతానికి లోబడి బీసీ, ఎస్సీ, ఎస్టి రిజర్వేషన్ల ఖరారు చేస్తూ, గురు లేదా, శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వానికి డెడికేషన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించనున్నట్లు అధికార వర్గాల సమాచారం. ఈ నివేదిక ఆధారంగానే పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖకు అందజేసి, వెంటనే జిల్లాల్లో ఆయా పంచాయతీల వారీగా జనాభా ఆధారంగా రిజర్వేషన్ల ఖరారుకు ప్రభుత్వం ఆదేశించనుంది. వెంటనే రెండు రోజుల్లోనే జిల్లాస్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో సీఈవోలు, జిల్లా పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు పంచాయతీల వారీగా రిజర్వేషన్లను తయారు చేస్తారు. ఒకవేళ ఈనెల 26న షెడ్యూల్డ్ విడుదలైన పక్షంలో డిసెంబర్ 2, మూడు వారాల్లోగా ఎక్కువలో ఎక్కువగా డిసెంబర్ 20 నుండి 20 తేదీల్లోగా పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే అవకాశం ఉందని అధికారుల ద్వారా విశ్వాసనీయ సమాచారం....

# కార్తీక మాసం వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల....







**యాదగిరిగుట్ట నవంబర్ 20. (అఖండభూమి న్యూస్):** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం సమీపంలోని యాదగిరిగుట్ట దేవస్థాన తోటలో తులసీ దామోదర కళ్యాణము, శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతము నిర్వహించారు. అనంతరం కార్తీక వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వనభోజనంలో భాగంగా అందరితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి, అనువంశిక ధర్మకర్త, పాత్రికేయులు, ఆలయ అధికారులు, సిబ్బంది, సంస్కృత విద్యాపీఠం ప్రతినిధులు, విద్యార్థులు, పోలీసు, తదితర శాఖల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.....

# తుపాను బాధిత కుటుంబాలకు సాల్వేషన్ ఆర్మీ సాయం







**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా కొల్లూరు మండలంలో మోంథా తుపాను కారణంగా నిరాశ్రయు లైన కుటుంబాలకు అంతర్జాతీయ రక్షణ (సాల్వేషన్ ఆర్మీ) సైన్యం ఎమర్జెన్సీ డిజాస్టర్ సర్వీసెస్ ఆధ్వ ర్యంలో సహాయక కార్యక్రమం చేపట్టారు మండ లంలోని ఈపూరులంక మొసలిపాడు గ్రామా లలోని పలు కుటుంబాలకు నిత్యావసర సరుకు లను పంపిణీ చేశారు కార్యక్రమంలో సాల్వేషన్ ఆర్మీ రాష్ట్రీయ నాయకులు కమిషనర్ దాసరి దానియేల్ రాజు మేజర్ చింత ప్రభాత్ కుమార్ సాల్వేషన్ ఆర్మీ ప్రతినిధులు లెఫ్ట్ కల్నల్ గేరా థామస్ కెప్టెన్ రమేష జీవన్రాయ్ మేజర్ రవి మోసెస్ మేకతోటి శరత్ ప్రవీణ్ ఈపూరులంక సర్పంచి మేకతోటి శ్రీకాంత్ పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## ఘనంగా బాలల హక్కుల దినోత్సవం

చిలకలగెడ్డ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో లో నిర్వహణ.










**అనంతగిరి, నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం చిలకలగెడ్డ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో బాలల హక్కుల దినోత్సవ కార్యక్రమం పాఠశాల సహోపాధ్యాయులు నరాజి. మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిల్లో.నోకుల్,మల్లేశ్వరరావు శ్రీదేవి మాట్లాడుతూ. 18 సంవత్సరాలు నిండని వారంతా బాలలే. బాలల, పోషణ, సమగ్రాభివృద్ధి తల్లిదండ్రుల కనీస బాధ్యత బాలల హక్కులు బాధ్యతలను ఐక్యరాజ్యసమితి 1989లో ప్రతిపాదించింది. ఇవి ప్రపంచంలోని బాలల యువకుల హక్కులు భారత ప్రభుత్వం ఈ పత్రాన్ని 1992లో ఆమోదించింది. స్వేచ్ఛతో కూడిన భావవ్యక్తీకరణ హక్కు హామీ దూషణల నుంచి రక్షణ సురక్షిత సౌకర్యవంతమైన గృహాలు నాణ్యమైన విద్య పొందడంఅర్హతలనుపెంపొందించుకోవడం వారసత్వం విశ్వాసాల మీద గర్వంగా ఉండుట హింస లేకుండా జీవించడం పొరపాట్లు చేయడం, సరిదిద్దుకునే అవకాశాన్ని పొందే ఆరోగ్య పరిరక్షణ, కనీస ఆరోగ్యం, తాగునీరు అందరికీ లభించడం ఆర్థిక దోపిడి నుంచి రక్షణ మొదలు హక్కులను బాల బాలికలు వర్తిస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయులు జమితి లక్ష్మణమ్మ, పట్టాసి వనిత మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా సర్కారీసేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## కార్తీక దీపోత్సవం మహా కర్పూర హారతి లో గాదె మధుసూదన రెడ్డి





**పిట్టలవాని పాలెం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** పిట్టలవానిపాలెం మండల కేంద్రం కొత్తపేట నందు వేంచేసి ఉన్న శ్రీశ్రీ పోతురాజు తాత సన్నిధి నందు కార్తీక మాసం చివరి రోజున ఏర్పాటు చేసిన లక్ష దీపోత్సవం మహా కర్పూర హారతి కార్యక్రమమునకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తొలి దీపాన్ని మరియు మహా కర్పూర జ్యోతిని వెలిగించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూధన రెడ్డి ఆయన వెంట గోవతోటి విజయ్ కుంచల వీరరాఘవరెడ్డిపులుగు చినవీర రాఘవరెడ్డి,దేగల రవి రెడ్డి అలవల అశోక్ రెడ్డి పులి నాగేశ్వరరావుపులుగు సుబ్బారెడ్డి పులి సాయి శ్రీధర్ రెడ్డి,కుంచెల కిరణ్ కుమార్ రెడ్డి పులి దినేష్ రెడ్డి బాల శివకృష్ణారెడ్డి యువసేన గ్రామ పెద్దలు మహిళలు మరియు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైలం నవంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా శ్రీ రాజరాజేశ్వరీ కూచిపూడి కళాశాల, రాజమండ్రి వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో వినాయకస్తుతి, శివతాండవం, కాలభైరవాష్టకం, శ్రీశైల శివమయం, ఓంకారనాదం, శంకరా శశిధర, శ్రీచక్రరాజ సింహాసనే తదితర గీతాలకు శరణ్యశ్రీప్రవల్లిక, అక్షిత, బిందు, ప్రణమ్య, చాతుర్య, లలిత, వేదశ్రీ, పల్లవి, రూప, సహస్ర, అఖిల తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ విభూది రామ్ ప్రసాద్ మరియు వారి బృందం, కాకినాడ వారిచే 'శివలీలలు' కంజీర కథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో కథకులుగా విభూతి రామ్ ప్రసాద్, హార్మోనియం సహకారాన్ని చక్రీ, డోలక్ సహకారాన్ని గోవిందరాజు అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## లక్ష రూపాయల్లో లక్షణమైన ఈవీ బైక్స్.. ది బెస్ట్ బైక్స్ ఇవే..!



ఏప్రిల్ 2025లో రిటైల్ గణాంకాల ఆధారంగా 58 శాతం వాటాతో ఈవీ మార్కెట్‌లో ద్విచక్ర వాహనాలు హల్‌చల్ చేస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలు, వాణిజ్య వాహనాలతో సహా మొత్తం ఈవీ విభాగం సంవత్సరానికి 17 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగం మొదటిసారిగా 1 మిలియన్ అమ్మకాలను సాధించింది. అలాగేసంవత్సరానికి 21 శాతం బలమైన వృద్ధిని చూసింది. ఈ విభాగంలో ఎలక్ట్రిక్ స్కూటర్లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. కానీ మార్కెట్లో ఆల్-ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు కూడా అందుబాటులో ఉన్నాయి. వీటిలో లక్ష రూపాయల లోపు అత్యంత సరసమైన ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లపై ఓ లుక్కేద్దాం.

### రివోల్ట్ మోటార్స్ ఆర్‌వీ1

రివోల్ట్ మోటార్స్ ఆర్‌వీ1 మోటర్ బైక్ ధర రూ. 90,000గా ఉంటుంది. రివోల్ట్ మోటార్స్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ విభాగంలో అగ్రగామిగా ఉంది. ఈ కంపెనీ ఐదు ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను అందిస్తుంది. రివోల్ట్ ఆర్‌వీ1, రివోల్ట్ ఆర్‌వీ1ం, రివోల్ట్ బ్లేజ్‌ఎక్స్, రివోల్ట్ ఆర్‌వీ400 బీఆర్‌జెడ్, రివోల్ట్ ఆర్‌వీ400. రివోల్ట్ మోటార్స్ లైనప్‌లో అత్యంత సరసమైన వాహనం అయిన రివోల్ట్ ఆర్‌వీ1 నిలుస్తుంది. ఈ బైక్ 2.2 కేడబ్ల్యూహెచ్ లిథియం-అయాన్ బ్యాటరీ సామర్థ్యంతో 2.8 కేడబ్ల్యూహెచ్ మోటారును కలిగి ఉంది. ఆర్‌వీ 12 గంటల 15 నిమిషాల్లో 0-80 శాతం ఛార్జ్ అవుతుంది. అలాగే ఓ సారి చార్జ్ చేస్తే 100 కి.మీ.లేజ్ ఇస్తుంది. ఈ కంపెనీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్, బ్యాటరీపై 5 సంవత్సరాలు లేదా 75,000 కి.మీ.ల వారంటీని అందిస్తోంది. అలాగే ఛార్జర్‌పై 2 సంవత్సరాల వారెంటీ అందిస్తుంది.

### ఒబెన్ రోర్ ఈజెడ్

ఒబెన్ రోర్ ఈజెడ్ ఈవీ బైక్ ధర రూ. 90,000గా ఉంది. ఒబెన్ రోర్ ఈజెడ్ బైక్ 2.6 కేడబ్ల్యూహెచ్ 3.4 కేడబ్ల్యూహెచ్, 4.4 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్స్ వస్తుంది. 2.6 కేడబ్ల్యూహెచ్ మోడల్ ధర రూ. 90,000. ఈ బైక్ 52 శ్రీన్‌ఎం టార్క్ తో 7.5 కేడబ్ల్యూహెచ్ (10 %ఎష్ట్రజూ%) అవుట్‌పుట్‌తో వస్తుంది. ఈబైక్ 95 కిలోమీటర్ల వేగతంతో దూసుకుపోతుంది. కేవలం 3.3 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ బైక్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 110 కి.మీ పరిధిని అందిస్తుంది. ఈ బైక్‌ను 2 గంటల్లో 80 శాతం వరకు ఛార్జ్ అవుతుంది. ఈ బైక్‌కు 8 సంవత్సరాలు లేదా 80,000 కి.మీ క్లాస్-లీడింగ్ బ్యాటరీ వారంటీ ఉంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్

### ఓలా రోడ్‌స్టర్ ఎక్స్

ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ ఈవీ బైక్ ధర రూ. 99,999గా ఉంది. ఈ బైక్ మూడు బ్యాటరీ ఎంపికలతో అందుబాటులో ఉంటుంది. 2.5 కేడబ్ల్యూహెచ్, 3.5 కేడబ్ల్యూహెచ్, 4.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఎంపికల్లో ఈ బైక్‌ను కొనుగోలు చేయవచ్చు. 2.5 కేడబ్ల్యూహెచ్ వెర్షన్ ఓ సారి చార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ అందిస్తుంది. అలాగే ఈ బైక్ 7 కేడబ్ల్యూ గరిష్ట శక్తిని అందుకుంటుంది. ఛార్జింగ్ విషయానికి వస్తే ఈ బైక్ 6.2 గంటల్లో 0 %-% 80 శాతం వరకు చార్జ్ అవుతుంది. ఈ బైక్ కేవలం 3.4 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఓలా ఎలక్ట్రిక్ ఈ బైక్‌కు 3 సంవత్సరాలు లేదా 50,000 కి.మీ బ్యాటరీ వారంటీని అందిస్తోంది.

### ప్యూర్ ఈవీ ఎకో డ్రిఫ్ట్ జెడ్

ప్యూర్ ఈవీ ఎకో డ్రిఫ్ట్ జెడ్ ధర రూ. 99,999 నుంచి ప్రారంభం అవుతుంది. ఎకో డ్రిఫ్ట్ 3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో 3 కేడబ్ల్యూ (4 బీహెచ్‌పీ) గరిష్ట అవుట్‌పుట్, 2 కేడబ్ల్యూ (2.6 బీహెచ్‌పీ) అవుట్‌పుట్‌తో పని చేస్తుంది. ప్యూర్ ఈవీ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ గరిష్టంగా 80 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. ఈ బైక్ 5 సెకన్లలో 0 %-% 40 కిలోమీటర్లు, 10 సెకన్లలో 0 %-% 60 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఈ బైక్ 3 గంటల్లో 20 %-% 80 శాతం, 6 గంటల్లో 0 %-% 100 శాతం ఛార్జ్ అవుతుంది. ఈ బైక్‌లో మూడు రైడ్ మోడ్‌లు ఉంటాయి.

## కొత్తగా ఉద్యోగం వచ్చిందా? ఆ పని వెంటనే చేయమంటున్న నిపుణులు

కొత్తగా ఉద్యోగం పొందిన వారు కచ్చితంగా ఆర్థిక ప్రణాళిక రచించుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీ కారణంగా ఫోన్‌లోనే పెట్టుబడి యాప్‌లతో పాటు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల పెరుగుదల కారణంగా చాలా సులభంగా పెట్టుబడి రుణం తీసుకోవచ్చని చెబుతున్నారు. అయితే ఈ పెట్టుబడి అనేది బీమా పాలసీల్లో పెడితే మంచి లాభాలు ఉంటాయని సూచిస్తున్నారు. జీవిత బీమా లేదా ఆరోగ్య బీమా వంటి పథకాల్లో పెట్టుబడి మంచి నిర్ణయం అయిన సూచిస్తున్నారు. ఈ పెట్టుబడులు పన్ను నిర్వహణ విషయంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటున్నారు.

### ముందుగానే ప్రారంభించడం

కెరీర్ తొలి సంవత్సరాలు పెట్టుబడులకు కీలకమైనవిగా ఉంటాయి. ఈ సమయంలోనే సరైన ఆర్థిక అలవాట్లను పెంపొందించుకుంటే జీవితాంతం ప్రయోజనాలను అందిస్తాయి. ఆకస్మిక వైద్య అత్యవసర పరిస్థితులు, ఉద్యోగ నష్టం లేదా ప్రమాదాల వల్ల కలిగే ఆర్థిక ఇబ్బందుల నుంచి మంచి బీమా పథకం రక్షణ కల్పిస్తుంది. ఇంటిని కొనడం, వ్యాపారాన్ని ప్రారంభించడం లేదా ముందస్తు పదవీ విరమణ కోసం ప్రణాళిక వంటి ప్రధాన జీవిత లక్ష్యాలను సాధించడానికి పునాది వేస్తుంది. ముఖ్యంగా ప్రతి నెలా రూ.5,000 పెట్టుబడి పెట్టడం వల్ల పదవీ విరమణ సమయంలో 35 ఏళ్ల వ్యక్తి కంటే రెండింతలు ఎక్కువ సంపదను పొందవచ్చు.

### రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం

భారతదేశంలో బీమాను తరచుగా తప్పుగా అర్థం చేసుకుంటారు. అందువల్ల బీమా విషయంలో ఎవరూ సరైన నిర్ణయం తీసుకోరు. అయితే బీమా పథకం అనేది ఆర్థిక రక్షణకు ముఖ్యమైన మార్గం. ముఖ్యంగా ప్రతి ఉద్యోగికి ఆరోగ్య బీమా చాలా



కీలకం. కంపెనీ ఇచ్చే ఆరోగ్య బీమాపై మాత్రమే ఆధారపడకుండా వ్యక్తిగతంగా కూడా ఆరోగ్య బీమా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇలా చేస్తే ఉద్యోగ మార్పులతో సంబంధం లేకుండా నిరంతర కవరేజీని పొందవచ్చని పేర్కొంటున్నారు. అలాగే టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కూడా తీసుకోవాలని చెబుతున్నారు.

### పెట్టుబడులను ప్లాన్ చేయడం

పెట్టుబడులు ఉన్నత లక్ష్యాలతో ఉద్దేశపూర్వకంగా చేస్తే మంచి ఫలితాన్ని పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. బీమా పథకాలు అంటే కేవలం పన్నులను ఆదా చేయడానికి మీరు చేసేవి కావు. ప్రతి యువకుడు ఆర్థిక లక్ష్యాలను మ్యాప్ చేయడం ద్వారా బీమా పాలసీలను ప్రారంభించాలని చెబుతున్నారు. అత్యవసర నిధిని నిర్మించడం వంటి స్వల్పకాలిక, వాహనం లేదా ఆస్తిని కొనుగోలు చేయడం వంటి మధ్యకాలిక లేదా పదవీ విరమణ వంటి దీర్ఘకాలిక. లక్ష్యాలను నిర్వచించిన తర్వాత సరైన పెట్టుబడి సాధనాలను ఎంచుకోవడం చాలా సులభం అవుతుంది. బీమాతో పాటు పీపీఎఫ్, ఎస్ఐపీ, స్టాక్ మార్కెట్, యూలిప్ వంటి స్కీమ్స్ పెట్టుబడి పెట్టాలని సూచిస్తున్నారు.

## అధిక రాబడి కోసం చూస్తున్నారా? పోస్టాఫీసులు అద్భుతమైన స్కీమ్స్!







పోస్టాఫీసులో రకరకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. మంచి రాబడి పొందేందుకు, మీ డబ్బుకు ఎలాంటి రిస్క్ లేకుండా ఉండేందుకు పోస్టాఫీసులు అద్భుతమైన పథకాలు ఉన్నాయి. ఇందులో ఇన్వెస్ట్ చేస్తే మంచి వడ్డీ రేటు వస్తుంది. అంతేకాదు పన్ను మినహాయింపు సదుపాయం కూడా ఉంటుంది.. పోస్టల్ సేవింగ్స్ ఖాతా: ఈ పథకం కనీసం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. వడ్డీ రేటు సంవత్సరానికి 4 శాతం. ఇది బ్యాంకు ఖాతా లాగా పనిచేస్తుంది. అలాగే తక్కువ వడ్డీ రిస్క్‌తో సురక్షితమైన పొదుపు ఎంపిక. ఒక వ్యక్తికి ఒకసారి మాత్రమే ఖాతా తెరవడానికి అనుమతి ఉంది. మనం వరుసగా మూడు సంవత్సరాలు చెల్లించకపోతే, ఖాతా రద్దు అవుతుంది. సంబంధిత పత్రాలను సమర్పించడం ద్వారా మీరు మీ ఖాతాను కూడా పునరుద్ధరించవచ్చు.

పోస్టల్ సేవింగ్స్ ఖాతా: ఈ పథకం కనీసం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. వడ్డీ రేటు సంవత్సరానికి 4 శాతం. ఇది బ్యాంకు ఖాతా లాగా పనిచేస్తుంది. అలాగే తక్కువ వడ్డీ రిస్క్‌తో సురక్షితమైన పొదుపు ఎంపిక. ఒక వ్యక్తికి ఒకసారి మాత్రమే ఖాతా తెరవడానికి అనుమతి ఉంది. మనం వరుసగా మూడు సంవత్సరాలు చెల్లించకపోతే, ఖాతా రద్దు అవుతుంది. సంబంధిత పత్రాలను సమర్పించడం ద్వారా మీరు మీ ఖాతాను కూడా పునరుద్ధరించవచ్చు.

1 / 6

రికరింగ్ డిపాజిట్ (%=ఐ%): ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. కనీసం నెలకు రూ.100 చొప్పున 5 సంవత్సరాల పాటు చెల్లించాలి. మన ఆదాయం ఆధారంగా నెలవారీగా ఎంత చెల్లించాలో నిర్ణయించుకోవచ్చు. ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. నెలవారీ ఆదాయంపై ఆధారపడే మధ్యతరగతి కుటుంబాలకు అనువైన నెలవారీ పొదుపు పథకం ఇది. ఈ పథకంలో చేరిన 1 సంవత్సరం తర్వాత మీరు ఖాతాలోని మొత్తంలో 50 శాతం వరకు పొందవచ్చు. ఈ పథకంలో చేరిన 3 సంవత్సరాల తర్వాత మీరు ఖాతాను మూసివేసి మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు. రికరింగ్ డిపాజిట్ (%=ఐ%): ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. కనీసం నెలకు రూ.100 చొప్పున 5 సంవత్సరాల పాటు చెల్లించాలి. మన ఆదాయం ఆధారంగా నెలవారీగా ఎంత చెల్లించాలో నిర్ణయించుకోవచ్చు. ఈ పథకం సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని సంపాదిస్తుంది. నెలవారీ ఆదాయంపై ఆధారపడే మధ్యతరగతి కుటుంబాలకు అనువైన నెలవారీ పొదుపు పథకం ఇది. ఈ పథకంలో చేరిన 1 సంవత్సరం తర్వాత మీరు ఖాతాలోని మొత్తంలో 50 శాతం వరకు పొందవచ్చు. ఈ పథకంలో చేరిన 3 సంవత్సరాల తర్వాత మీరు ఖాతాను మూసివేసి మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు.

2 / 6

టైమ్ డిపాజిట్: ఈ పథకం కాలపరిమితిని బట్టి, సంవత్సరానికి 6.9 శాతం నుండి 7.5 శాతం వరకు వడ్డీని అందిస్తుంది. అలాగే, మీరు 5 సంవత్సరాల ప్రణాళికలో చేరితే సెక్షన్ 80%జ% కింద మీకు పన్ను మినహాయింపు లభిస్తుంది. ఈ పథకం బ్యాంకులతో సమానంగా వడ్డీని అందిస్తుంది. 6 నెలల తర్వాత అవసరమైతే మీరు కొంత మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ దానిపై వడ్డీ వసూలు చేస్తారు.



టైమ్ డిపాజిట్: ఈ పథకం కాలపరిమితిని బట్టి, సంవత్సరానికి 6.9 శాతం నుండి 7.5 శాతం వరకు వడ్డీని అందిస్తుంది. అలాగే, మీరు 5 సంవత్సరాల ప్రణాళికలో చేరితే సెక్షన్ 80%జ% కింద మీకు పన్ను మినహాయింపు లభిస్తుంది. ఈ పథకం బ్యాంకులతో సమానంగా వడ్డీని అందిస్తుంది. 6 నెలల తర్వాత అవసరమైతే మీరు కొంత మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. కానీ దానిపై వడ్డీ వసూలు చేస్తారు.

3 / 6

నెలవారీ ఆదాయ పథకం: మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ పదవీ విరమణ చేసిన వారికి, స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు ఇది ఒక అవకాశం. ఈ పథకం సంవత్సరానికి 7.4 శాతం వడ్డీని సంపాదిస్తుంది. రూ. 9 లక్షలు, ఉమ్మడి ఖాతా కలిగి ఉండాలనుకునే వారు గరిష్టంగా రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

నెలవారీ ఆదాయ పథకం: మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ పదవీ విరమణ చేసిన వారికి, స్థిరమైన ఆదాయాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు ఇది ఒక అవకాశం. ఈ పథకం సంవత్సరానికి 7.4 శాతం వడ్డీని సంపాదిస్తుంది. రూ. 9 లక్షలు, ఉమ్మడి ఖాతా కలిగి ఉండాలనుకునే వారు గరిష్టంగా రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

4 / 6

సుకన్య సమృద్ధి యోజన: తమ ఆడపిల్ల చదువు, వివాహం కోసం ప్రణాళిక వేసుకునే వ్యక్తులకు అనుకూలం ఈ పథకం తీసుకోవచ్చు. 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్లల కోసం తల్లి లేదా తండ్రి ఈ స్కీమ్‌ను ప్రారంభించవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. వడ్డీ రేటు సంవత్సరానికి 8.2 శాతం. ఈ స్కీమ్‌లో మీరు రూ.250 నుంచి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ స్కీమ్ కాల వ్యవధి 21 సంవత్సరాలు.

సుకన్య సమృద్ధి యోజన: తమ ఆడపిల్ల చదువు, వివాహం కోసం ప్రణాళిక వేసుకునే వ్యక్తులకు అనుకూలం ఈ పథకం తీసుకోవచ్చు. 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్లల కోసం తల్లి లేదా తండ్రి ఈ స్కీమ్‌ను ప్రారంభించవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. వడ్డీ రేటు సంవత్సరానికి 8.2 శాతం. ఈ స్కీమ్‌లో మీరు రూ.250 నుంచి రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ స్కీమ్ కాల వ్యవధి 21 సంవత్సరాలు.

5 / 6

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్: దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది ఉత్తమ ఎంపిక. పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. అవసరమైన సమయంలో నిర్దిష్ట మొత్తాన్ని ఉపసంహరించుకోవడానికి ఈ ప్లాన్ మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ పథకంలో కనీస మొత్తం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్టంగా రూ. 15 సంవత్సరాలకు 1.5 లక్షలు.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్: దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఇది ఉత్తమ ఎంపిక. పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పన్ను రహితంగా ఉంటాయి. అవసరమైన సమయంలో నిర్దిష్ట మొత్తాన్ని ఉపసంహరించుకోవడానికి ఈ ప్లాన్ మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ పథకంలో కనీస మొత్తం రూ.500 నుండి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్టంగా రూ. 15 సంవత్సరాలకు 1.5 లక్షలు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559